
జన్మదిన శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ లీడర్, పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY BOSS
తాండెపు ఆదినారాయణ
బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ
ఉపాధ్యక్షులు
షేక్ అబ్దుల్ రజాక్
రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్
ఆర్గనైజింగ్ సెక్రటరీ
కామినేని జనార్ధన్
మార్టూరు పట్టణ టి.డి.పి.
అధ్యక్షులు


జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, పర్చూరు నియోజకవర్గ ప్రజల
అభిమాన నాయకులు మా యంగ్ & డైనమిక్ లీడర్
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,
మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
పి. ఉదయ భాస్కరరావు
పి.యస్.రావ్ గ్రూప్, బూధవాడ, చీమకుర్తి

## మృతుని కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ ఆర్ధిక సాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామానికి చెందిన ఈపూరు కృపారావు(64) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖై తేపల్లి షాలెంరాజు స్పందించి మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ 5000లు సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,పులివర్తి సాల్మన్ రాజు,జుజ్జువరపు కోటేశ్వరరావుల చేతుల మీదుగా మృతుని భార్య ఈపూరు మార్తమ్మకు రూ 5000 లు అందించారు.

## దేవస్థానంలో సుదర్శన హెూమం



నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగ రం-గిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమే త వెంకటేశ్వరస్వామి దేవ స్థానంలో స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ మారుతీ శ్రీరామ్‌ప్రసాద్ సుదర్శన హెూ మం నిర్వహిం చారు. శనివారం దేవస్థానం సందర్శించిన ఆయన మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో వేంచేసియున్న ఈ దేవస్థానంలో భక్తులకు అన్ని వసతులు కల్పించటం సంతోషించదగి నదన్నారు. దేవస్థానం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శ్రీరామ్‌ప్రసాద్‌ను సత్కరించి, భక్తులకు అన్నవితరణ గావించారు.

## పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో పోటీతత్వం: సుబ్బారావు



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందేందుకు వివిధ రకాల పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సుబ్బారావు అన్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభను విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో సమ్మెటివ్-1 పరీక్షలో అత్యధిక మార్కులు పొందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు జి. రమేష్ సమకూర్చిన బహుమతులందజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇ. నెహ్రూ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులం దజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ, ఉపాధ్యాయులు రాఘవయ్య, సుదర్శన్, లక్ష్మణరావు, భాస్కర రావు, రాజ్యలక్ష్మి, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో మహిళల ఉపాధికి దోహదం: మోహన్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆర్థిక పురో భివృద్ధి సాధించేం దుకు స్వయం ఉపాధి పథకాలు మహిళలకు ఎంతగానో దోహదపడతాయని మండల పరిషత్ అధ్యక్షులు యల్లమాటి మోహన్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వాసవి మహిళా మండలి,ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పై రెండు రోజులు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కుట్టు శిక్షణ సంబంధించిన మెటీరియల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఉషా కోఆర్డినేటర్ కె శివయ్య మాట్లాడు తూ గత ఏడాది తమ సంస్థ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్ లు అందించడం జరిగిం దన్నారు. వాసవి మహిళా మండలి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బాపట్ల కలెక్టర్ తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునః నిర్మాణం, పునర్విభజన ప్రక్రియలో భాగంగా బాపట్ల సూర్యలంక వెళ్లే మార్గంలోని సరస్వతి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఒక్కొక్క గదికి ఒక్కొక్క అధికారిని పంపించి హాజరు సరిగా ఉందా లేదా సరి పోల్చి ఫోటోలు తీయించారు. దాదాపు 45 నిమిషాలకుపైగా పాఠశాలలోనే ఉండి దస్త్రాలను పరిశీలించారు. ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22 మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి త్రై మాసంలో 48 పిరియడ్ లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సిలబస్ పూర్తయిందా లేదా, స్లిప్ టెస్టులు తదితర పరీక్షల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యా బోధనపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం వడ్డింపు, అన్నం, కూరలు రుచిగా ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఈవో పురుషోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్‌ను అభినందించిన ఎస్పీ




బాపట్ల మేజర్‌న్యూస్: 2024 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాపట్ల జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు గత ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో సమర్థ యాప్ రూపొందించిన బాపట్ల జిల్లా ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్ అవార్డు అందుకున్నారు. జనవరి 25 న శనివారం విజయవాడ నందు జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.ఎస్. కె.విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. పురస్కారంలో భాగంగా రూ.15,000/- నగదు, మెమెంటో, ప్రశంసాపత్రం లభించింది. సమర్ధ యాప్ వినియోగించి గత సార్వత్రిక ఎన్నికలలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రశాంత వాతావ రణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడ ఏ చిన్న అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న నిమిషాల వ్యవధి లోనే పోలీస్ అధికారులు సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకోవడం వల్ల సమస్య తీవ్రత పెరగకుండా ఆదిలోనే పరిష్కరించడం జరిగింది. బాపట్ల జిల్లాను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా సమర్థ యాప్ ను ఎన్నికల కమిషన్ అమలులోకి తీసుకురావడం జరిగింది. ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్ అవార్డు అందుకున్న ఐటి కోర్ ఎస్.ఐ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# ఓటరు దినోత్సవం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగి ంచుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. జనవరి 25న శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1950 జనవరి 25న జాతీయ ఎన్నికల కమిషన్ ఏర్పడిందన్నారు. ఆ రోజునే జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గ్రహించి మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ పోలీస్ అధికారులు, సిబ్బంది చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: కవాతు రిహార్సల్స్ అద్భుతంగా నిర్వహించారని జిల్లా ఎస్పీ కవాతు నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. జనవరి 25న శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్ కు జిల్లా ఎస్పీ అతిధిగా విచ్చేసి పరిశీలించారు. ముందుగా ఎస్పీ జాతీయ పతాకము ఎగురవేసి జెండా వందనం సమర్పించారు. అనంతరం పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన అడ్మిన్ ఆర్.ఐ మౌలు ద్దీన్ అతిథికి గౌరవ వందనం సమర్పించి కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించారు. అతిధి పరేడ్ కవాతు పరిశీలన వాహ నంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం పెరేడ్ కమాండర్ అతిధి ఆదేశాలను తీసుకొని పోలీస్ బలగాలు, ఎన్.సి.సి విద్యార్థులతో చేసిన పరేడ్ మార్చింగ్ చూపరులను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా నిర్వహించు కుంటూ బేస్ లైన్ వద్దకు చేరుకున్నారు. అతిధి ప్రసంగం ముగిసిన తదుపరి పరేడ్ మార్చింగ్ నిర్వహించుకుంటూ అతిథికి గౌరవ వందనం సమర్పించి కవాతు బలగాలు మైదానాన్ని వీడారు. అనంతరం టైగర్, షాడో, బిట్టు, చెర్రీ అను పోలీస్ జాగిలాలతో ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టైగర్ జాగిలం అతిథికి గౌరవ వందనం సమర్పించి బొకే ఇచ్చిన విధానం, షాడో జాగిలం వాసన ద్వారా వస్తువును కనిపెట్టిన విధానం, ఫైర్ జంప్ విన్యాసాలు నిర్వహించిన విధానం, బిట్టు జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్స్ గుర్తించిన విధానం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందన్నారు. పోలీస్ జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందన్నారు. జనవరి 26న ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు మరింత అద్భుతంగా నిర్వహించాలని కవాతు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్‌కు సన్మానం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అల్లూరు గ్రామంలో 11 నెలల్లో 169 ఎల్ఐసి పాలసీలు కట్టించిన ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాస్ ను లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ వృత్తి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఇండియా 1964 ఎల్ఐసి ముఖ్య అతిథి విద్యావేత్త వీర రాఘవయ్య చేతుల మీదగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు సహకరించిన కష్టమర్లు దేవుళ్ళని అలాగే యూనియన్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విధాల అండగా ఉంటున్న పోలిశెట్టి కిరణ్ కుమార్, డా.షేక్ఫజుల్ రెహమాన్ కు, డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల ఈపూరు గ్రామ సమీపాన పితా సురేష్ అనే వ్యక్తి చంపాడు నుంచి భార్యకోసం ఈపూరు అనే గ్రామానికి వెళ్లుచుండగా ఈపూరు గ్రామమునకు అతి సమీపమున ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. వాహనదారులకు ఇది గమనించి 108 ఫోన్ చేయగా సకాలంలో స్పందించిన సిబ్బంది అతని వద్దకు వెళ్లి పరీక్షించగా ఎడమ కాలు విరిగినదని నిర్ధారించారు.

## రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న బీజేపీ ప్రభుత్వం



నగరం, మేజర్‌న్యూస్ :సంవిధాన్ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండలంలోని బూత్ నెం. 174-177 లలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న విధానం, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తి గురించి బీజేపీ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం స్థానిక మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీజేపీపైన, అంబేడ్కర్‌ను అవ మానించిన తీరు వివరించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి కొలగాని సునీత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అద్దేపల్లి రాఘవులు, మండల బీజేపీ అధ్యక్షులు జుజ్జువరపు సురేష్, మండల మాజీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కోటపాటి శివరామ కోటేశ్వరరావు, కోశాధికారి యల్లాప్రగడ సీతాపతి, బూత్‌లెవెల్ అధ్యక్షులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల



## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు : ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలందరికి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.1947ఆగస్టు నుండి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు బాపూజీ నాయకత్వంలో అనేక మంది దేశ నాయకులు, ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాల నపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలఫలితమే.అందరికి సమాన హక్కులు, అవకాశాలతో తయారు చేసిన మన రాజ్యాంగ ప్రతిని 1950 జనవరి 26న ఆమోదించడం జరి గింది. ఆ రోజునే మనం రిపబ్లిక్, గణతంత్ర దినోత్సవాన్ని జరుపు కొంటున్నాము. ఆ మహోద్యమ కారులకు నివాళులర్పించి, ఎల్ల వేళలా మన దేశాన్ని కాపాడుచున్న సైనికులను అభినందిస్తూ, నేడు 75గణతంత్ర దినోత్సవాన్ని ప్రకాశం జిల్లా ప్రజలు సంతోషంగా జరుపు కోవాలని కోరుచూ మీకు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## భావితరాలకు స్ఫూర్తి ప్రదాత
## ఆలూరు వెంకట రమణారావు

### కాంస్య విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాత, వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు అందించిన సేవలు చిరస్మరణీయ మైనవని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం శ్రీగిరి ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆలూరు వెంకట రమణారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో దామచర్ల ముఖ్య అతిథిగా పాల్గొని రమణారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒంగోలు కొండపై వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించడం ద్వారా రమణారావు శాశ్వతమైన కీర్తిని సంపాదించుకున్నారని వివరించారు. రమణారావు చేసిన సేవలను భావి తరాలకు తెలియ చెప్పే లక్ష్యంతో రమణారావు కాంస్య విగ్రహాన్ని శ్రీగిరి దేవస్థాన ధర్మకర్తలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీగిరి దేవస్థానానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని దామచర్ల హామీ ఇచ్చారు. ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కెజి శంకర్, ఏపీ పోలీస్ విశ్రాంత ఇన్స్పెక్టర్ జనరల్ జి సూర్య ప్రకాశ రావు, ఐ. మల్లికార్జున రావు, ఎస్ సాయి బాబా తదితరులు పాల్గొని ప్రసంగించారు.







## ప్రకాశం ఆఫీసర్స్‌కు అవార్డులు

- ఓటర్ల జాబితా రూపకల్పనలో జిల్లా అధికారుల ప్రతిభ
- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ చేతులమీదుగా అవార్డు ప్రదానం
- ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఒంగోలు ఆర్డీవో ప్రసన్న, దర్శి తహసీల్ధార్ శ్రావణ్‌కుమార్‌లకు అవార్డులు ప్రదానం
- అభినందనలు తెలిపిన జిల్లా అధికార యంత్రాంగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయ వాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఒంగోలు ఆర్డిఓ కే.లక్ష్మీ ప్రసన్న, దర్శి తహసిల్దారు ఎం.శ్రావణ్ కుమార్ లకు కూడా అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు అభినందించారు. అవార్డు అందుకున్న కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్‌కు జిల్లా అధికార యంత్రాంగం అభినందనలు తెలిపింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకులకు సర్వం సిద్ధం

### పోలీస్ పెరేడ్‌లో ఏర్పాట్లు, రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవరి 26న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హెూమ్ గార్డ్, విభాగాలు నుండి 7 ప్లాటూన్‌లు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు పెరేడ్ కమాండర్ గా నిర్వహించిన కవాత్ రిహార్సల్‌ను శనివారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరిశీలించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్‌ను కూడా పరిశీలించి కవాత్‌ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం పోలీస్ పరేడ్ ద్వారా ప్రకాశం ఖ్యాతిని చాటి చెప్పాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మహిళా, హెూమ్ గార్డ్, ఎన్‌సిసి ప్లాటూన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణతంత్ర వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, పాండు రంగారావు, ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి: సత్తేంద్ర, సైదా

### కలెక్టరేట్ వద్ద 'తాళిబజావ్' కాంగ్రెస్ వినూత్న నిరసనలో రాష్ట్ర, జిల్లా నేతలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటం ఏర్పడి పాలన ప్రారంభించి 7 నెలలు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని, కుంటి సాకులతో, మోసపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద వినుత్వంగా చేపట్టిన తాళిబజావు నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌతు సత్తేంద్ర బాబులు రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తల్లికి వందనం, 20 లక్షల ఉద్యోగాలు, 3000 నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20వేల రూపాయల రైతుకి రైతు భరోసా, మహిళలకి ప్రతినెల 1500 బ్యాంక్ అకౌంట్ లో జమ లాంటి సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ పేరుతో అమలు చేస్తామని ఎన్నికల ముందు గొప్ప గొప్ప మాట లు చెప్పి ఎన్నికల తర్వాత ఆ ఊసే ఎత్తక పోవడం దుర్మార్గమని సూపర్ సిక్స్ కాస్త సూపర్ ఫ్లాప్ గా మారిపోయిందని వారు ఎదవ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉద్య మాలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజాపక్షంగా ముందుండి పోరాడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక సంఘ అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త, ఐవైసీ కార్యదర్శి ఆర్ గౌస్ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజష్‌రాజ్, వద్దండి మల్లికార్జున రావు, బొడ్డు సతీష్, ఉంగరాల శ్రీనివాసరావు, గోరంట్ల కోటేశ్వరరావు, సుదర్శన్ రవి, కాకర్లపూడి వేణు, ఏమని కోటేశ్వరరావు, దాసరి రవి, మార్కాపూర్ నియోజకవర్గ నాయకులు ఇమ్మానియేల్, వరప్రసాద్ బాబు, షేక్ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



అధినేత నారా చంద్రబాబునాయుడుకు ఆప్తుడు.. యువనేతకు అనుబంధ సోదరుడిగా.. ప్రజల మన్ననలు, ఓర్పుతో ఉద్దండుల కోటలకు తూట్లు పొడిచిన ఆయన రాజకీయ చాణిక్యత అందరికీ స్ఫూర్తిదాయకం.. ప్రజల మన్ననలే తనకు రక్ష అని భావించి భావితరాలకు బాసటగా నిలుస్తూ సమిష్టి నాయకత్వంతో నమ్ముకున్న ఆదరించిన తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. పర్చూరు చరిత్రలో ఎవరూ.. ఎప్పుడూ చూడని విధంగా, ఊహించని రీతిలో పర్చూరు కోటపై పసుపు జెండాను హ్యాట్రిక్‌గా ఎగురవేసి పర్చూరును ప్రగతిపథంలో నడిపిస్తున్న పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుపై 'సూర్య' ప్రత్యేక కథనం..











# ప్రజలకు భరోసా.. మన సాంబన్న

## అధినేతకు ఆప్తుడు, యువనేతకు అనుబంధ సోదరుడిగా ఏలూరి రాజకీయ ప్రయాణం

## ప్రజల మన్ననలు, ఓర్పుతో ఉద్దండుల కోటలకు తూట్లు - ఓటమి ఎరుగని విజేతగా ఏలూరి రాజకీయం

## భావితరాలకు బాసటగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఏలూరి అంటేనే ప్రజలకు అపార నమ్మకం

## సమిష్టి నాయకత్వంతో పార్టీ బలోపేతం - పర్చూరును ప్రగతిపథంలో నడిపించే రథసారధిగా ఎమ్మెల్యే ఏలూరి

## పర్చూరు కోటపై హ్యాట్రిక్ పసుపు జెండాను ఎగురవేసిన శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పర్చూరు ప్రజల విశ్వసనీయత పొందిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు మాత్రమే సొంతం అని అక్కడి ప్రజలు చెబుతారు. నమ్ముకున్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఏలూరి కల్పించిన నమ్మకం, భరోసాతో రాజకీయాల్లో కొత్త ఒరవడి మొదలైంది. ప్రజల ఆశలు ఆకాంక్షలకనుగుణంగా అడుగులు వేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలతో ఎమ్మెల్యే సాంబశివరావు ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారు. తనను గెలిపించిన ప్రజలకు జవాబుదారీతనంతో పాటు ప్రజా శ్రేయస్సు కోరే ప్రజా సేవకుడిగా అను నిత్యం ప్రజల కోసం పని చేయడం ఆయన సహజ నైజంగా మారడంతో ప్రజలు ఆయన వెంట నడుస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ ప్రజాసేవను ఆయుధాలను మలచుకొని నాయకు డంటే సాంబన్న అనే నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.







### అధినేత మెచ్చిన నాయకుడిగా...

అధినేత చంద్రబాబు మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి రికార్డు సృష్టించారు. ప్రతిపక్షంలో పార్టీ రథసారధిగా పగ్గాలు చేపట్టి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల నేతలను ఏకతాటిపైకి తీసుకువచ్చారు. పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించినా విజయవంతం చేయడంలో సఫలీకృతులయ్యారు. జిల్లా నేతలతో ప్రతీ సమస్యపై ఐక్యంగా ఉద్యమించారు. ఉమ్మడి ప్రకాశం స్ఫూర్తిని రాష్ట్రమంతా చాటేలా కొత్త జవసత్వాలు నింపారు. అధినేత చంద్రబాబునాయుడుకు సన్నిహితుడుగా ఉంటూ పార్టీ పటిష్టతకు అహర్నిశలు శ్రమించారు. ప్రతిపక్షంలో సైతం క్రమశిక్షణ కలిగిన ఓ కార్యకర్తల పనిచేసి అందరి చేత ప్రశంసలు అందుకున్నారు. ప్రతిపక్షంలో సైతం ప్రజాసేవ అభివృద్ధి అంకితభావంతో ఆదర్శ యువ ఎమ్మెల్యేగా జాతీయ అవార్డును దక్కించుకొని అందరి జేజేలు అందుకున్నారు. చంద్రబాబునాయుడు మెచ్చిన నేతగా అరుదైన గౌరవం దక్కించుకున్నారు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు.



### పార్టీలకు అతీతంగా.. రాజకీయ చాణక్యత

పర్చూరు నియోజకవర్గంలో పార్టీలకతీతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ తాను కాలుపెట్టిన ప్రతిచోటా ప్రగతిబాటలకు మార్గం వేసుకుంటూ ముందుకు వెళుతు పర్చూరు నియోజ కవర్గ రూపురేఖలను మార్చివేస్తు కొత్త చరిత్రకు నాంది పలుకుతున్నారు. ఓర్పు సహనం శాంతి ఆప్యాయత అనురాగాలను ఆయుధాలుగా చేసుకుని పర్చూరు నియోజకవర్గాన్ని ప్రశాంత నిలయంగా మార్చారు ఎమ్మెల్యే ఏలూరి. ప్రతిక్షణం ప్రజల కోసం ప్రగతి కోసం అనే నినాదంతో పర్చూరు నియోజకవర్గాన్ని ప్రగతి బాట పట్టించి అభివృద్ధికి సారధిగా నిలిచారు. ఒక వైపు నియోజకవర్గ అభివృద్ధి మరోవైపు ఉద్దండులకు సైతం తన వ్యూహాలు అందకుండా పార్టీ అభ్యున్నతికి విశేష కృషి చేశారు. సమర్ధత, అంకితభావం, కష్టపడే తత్వం, విశ్వసనీయత కలిగిన నేతగా అధినేత చంద్రబాబు వద్ద గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రబాబు ఆశీస్సులతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యే ఏలూరి ఆది నుంచి కొత్త వరవడి సృష్టించి రాజకీయం సాగిస్తున్నారు. అధికారపక్షం అంచనాలను తలకిందులు చేస్తూ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని పార్టీ విజయబావుటా ఎగురవేయడంలో కీలకంగా వ్యవహరించారు. అందరి సమిష్టి కృషితో అధికార పక్షం ఆట కట్టించారు. ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలను అసెంబ్లీ సాక్షిగా ఎదురొడ్డి పోరాడారు. అనుక్షణం అధినేత చంద్రబాబుకు అండగా నిలిచారు. నియోజకవర్గంలో అధికార పార్టీ అరాచకాలను తన రాజకీయ చతురతతో ఎండగట్టారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగించేందుకు అధికారపక్షం చేసిన తన రాజకీయ చాణిక్యంతో ఛేదించి రాష్ట్రం మొత్తం నివ్వెరపోయేలా వైసీపీ ప్రభుత్వాన్ని గడగడలాడించారు.



### వేధింపులను తట్టుకొని... నిలబడి

ప్రతిపక్షంలో... అరాచక వైసిపికి భయపడి బయటకు ఎవరూ రాని సమయంలో నేనున్నానంటూ ఏలూరి పార్టీ కోసం ముందుకొచ్చారు. బాపట్ల పార్టీ పగ్గాలు చేతబట్టి క్యాడర్లో ఉత్సాహాన్ని నెలకొల్పి పార్టీకి కొండంత అండగా నిలిచారు. నేతలను సమన్వయం చేస్తూ ప్రభుత్వ కుట్రలను తిప్పికొడుతూ ముందుకు సాగారు. చివరకు ఆర్థికంగా అష్టదిగ్బంధనం చేసిన పార్టీ కోసం నాయకుడు 'నాయుడి'కి ఇచ్చిన మాట కోసం వెనకడుగు వేయలేదు. ఒక సామాన్య కార్యకర్తలా పార్టీకి అగ్రభాగాన నిలిచారు. వైసీపీ ప్రభుత్వ ఆంక్షలు వేధింపులు వెరవక సాంబన్న అరాచక ప్రభుత్వంపై పోరు సాగించారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పర్చూరులో తొలిసారి చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర చరిత్ర సృష్టించేలా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరిపై, ఆయన అనుచరులపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతూ లొంగదీసుకునేందుకు ఏలూరి వ్యాపారాలపై దాడులు చేసి ఆర్థికంగా దెబ్బతీశారు. అధికారం ఉపయోగించి ముఖ్యనేతలపై కేసులు పెట్టి తీవ్రంగా వేధించారు. ఒక్క కేసు లేని ఎమ్మెల్యే ఏలూరిపై దౌర్జన్యం చేసి దాడులకు తెగబడి అధికార దర్పంతో ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేశారు. అనుచరుల ఫ్యాక్టరీలపై వైసీపీ గుండాలతో దాడులు చేశారు. ఎక్కడా కూడా ప్రభుత్వ వేధింపులకు వెరవక అనుచరులకు నేనున్నానని భరోసా కల్పించారు. పర్చూరులో ఎలాగైనా గెలవాలని లక్ష్యంతో 25 వేల ఓట్లు తొలగించేందుకు కుట్రలకు పాల్పడ్డారు. వైసీపీ నేతల కుట్రలను అభిమన్యుడిలా పటాపంచలు చేశారు. న్యాయ పోరాటం చేస్తూ ఓటర్లకు అండగా వెన్నుదన్నుగా నిలిచారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తొలగించే అధికారం లేదని వైసీపీ పెద్దలపై పోరు సాగించారు.



### విజయ దరహాసంతో ప్రజానేతగా...

నాయకులకు కార్యకర్తలకు ఒక భరోసా నమ్మకం విశ్వాసాన్ని కలిగించిన ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గాన్ని పసుపు కోటగా మార్చారు. ప్రజలకు అనుక్షణం అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి కుటుంబానికి ఓ అన్నలా.. తమ్ముడిలా.. కుటుంబసభ్యుడిగా కలిసిపోయారు. తన ఉన్నత ఆలోచనల రాజకీయంతో రాజకీయాల్లో సమూల మార్పులకు నాంది పలికారు. విజయాలనే హారంగా మలుచుకుని తిరుగులేని విజేతగా నిలిచారు. ఏలూరికి ఎదురు నిలిచే నేతలే లేరనే రీతిలో ప్రస్థానం సాగించారు. వైసిపి తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్న సమయంలో సైతం ప్రత్యర్థులను మట్టికరిపించి ఓటమి ఎరుగని నేతగా చరిత్ర సృష్టించారు. జనం మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎదిగారు.

### ప్రగతి వారధి... అభివృద్ధి సారధి ఏలూరి

పర్చూరు నియోజకవర్గ రూపురేఖలు మార్చి నియోజకవర్గ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించారు. దశాబ్దాల ప్రజల స్వప్నాన్ని నెరవేర్చి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. చరిత్రలో సాధ్యం కాని ఎన్టీఆర్ వారధి నిర్మాణం చేసి ఆ బ్రిడ్జిపై నడిచి వచ్చి మళ్లీ ఓటు అడుగుతానని ప్రతిన బూనారు. ఎన్టీఆర్ వారధి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి అదే వారధిపై నడుచుకుంటూ వెళ్లి ఓట్లు అడిగిన వారధి సారధిగా సాంబన్న రికార్డు సాధించారు. ఒకటి రెండు కాదు ఇలా ఎన్నో బ్రిడ్జిలు రహదారులు నిర్మాణం చేసి పర్చూరు నియోజకవర్గాన్ని పునర్నిర్మాణం చేపట్టారు. ఎక్కడ కాలు పెడితే అక్కడ అభివృద్ధి అనే ఆయుధాన్ని ప్రజలకు పరిచయం చేసి ప్రగతి బాటసారిగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచారు. భావితరాలకు సైతం నాయకుడంటే సాంబన్న అనిపించేలా బాటలు వేశారు. రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేసి రాజకీయాల వైపు నడిచేలా చేశారు.

### భావితరాలకు బాసటగా...

రాజకీయ ఉద్దండలకు సైతం అందని వ్యూహాలతో.. యువ నాయకత్వానికి మార్గదర్శకునిగా మారారు. ప్రతి సమస్యను ఓర్పుగా ఎదుర్కొంటూ వచ్చిన అవకాశాలను మలుచుకొని తన లక్ష్యం దిశగా అడుగులు వేశారు. భవిష్యత్తు పరిస్థితులను వాస్తవానికి దగ్గరగా అంచనాలు వేస్తూ వేగంగా వ్యూహాన్ని అమలు చేస్తూ తన తెలివితేటలు ధైర్యంతో ముందుకు సాగారు. కష్ట నష్టాలకు భయపడకుండా నిగ్రహంతో తన రాజకీయ చతురతతో విజయతీరాలకు చేరారు. పటిష్టమైన నాయకత్వాన్ని తయారు చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్చూరు నియోజకవర్గ ఆవిర్భావం నుంచి ఎవరు సాధించలేని హ్యాట్రిక్ విజయాన్ని తన పేరిట సువర్ణ అక్షరాలతో లిఖించి పర్చూరు పసుపు కోటకు రారాజుగా నిలిచారు ఏలూరి సాంబశివరావు.



కారంచేడులో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలిసిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు



## నేడు 'సాంబన్న' జన్మదినోత్సవ పండుగ

**వేడుకలకు ముస్తాబైన ఏలూరి క్యాంప్ కార్యాలయం - మెగా ఉచిత వైద్యశిబిరం, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్**

**దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మోటార్ సైకిళ్లు - వృద్ధులకు వీల్‌చైర్స్, చేతికర్ర, వినికిడి యంత్రాలు, మెడ నడుము పట్టీలు**

**ఏలూరి యూత్ ఫిట్ నెస్ సెంటర్ ప్రారంభం - అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో వైద్యసేవలు**

**తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం - కేకులు, బొకేలు, శాలువాలకు దూరమంటూ ప్రకటన**

**పేద విద్యార్థులకు సహాయపడేలా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు**

పర్చూరు, మేజర్‌న్యూస్: విజనరీ లీడర్ పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం ముస్తాబైంది. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి తన పుట్టినరోజును ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ పలు సేవా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. అభివృద్ధి ప్రదాత ఓటమి ఎరగని నేత జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఊరువాడలో పర్చూరులో సంబరాలు నిర్వహించేందుకు శ్రేణులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా జన్మదినోత్సవ వేడుకలను పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ క్యాంపులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఉచిత జనరల్ వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం,క్యాన్సర్, వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం, స్కానింగ్ పరీక్షలు, ఉచితంగా మందులు అందించనున్నారు.

**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ప్రారంభం**

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరా వులు ఫౌండేషన్‌ను ప్రారంభించనున్నారు. అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ స్కిల్స్ నేర్పిం చేందుకు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్, ఎలమంచిలి ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫౌండేషన్‌ను ప్రారంభించనున్నారు.





**భారీ ఏర్పాట్లు:** అభిమాన నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం నేపథ్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా భారీ షామియానాలు, ఎల్‌ఈడి స్క్రీన్లు, వాటర్ బాటిల్స్, భారీ ఎత్తున అన్నదానం చేపడుతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.

# భక్తిశ్రద్ధలతో దళితుల జనవరి పండుగ





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీ హరిజన వాడలో నిజాంపట్నం పంచాయతీహరిజనవాడలో దళితవాడ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శనివారం పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ సందర్భంగా వారి బంధువులతో పండగ జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణుడు హాజరయ్యారు వారిని గ్రామస్తులు తప్పెట్లు మేళాలతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగలు క్రిస్మస్, జనవరి, ఈస్టర్ పండుగలను ఈ పండుగలను వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కొరకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివప్రసాద్ ఆదేశాల మేరకు సమస్యలు తీర్చే విధంగా మేము కృషి చేస్తామని వారు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో. టిడిపి నాయకులు గంగరాజు, అధవల రాజు, ముసలయ్య, నరసింహమూర్తి నాయుడు, ఇమ్రాన్ ఖాన్, బిక్షాలు, మట్లపూడి ఆనందరావు, భాస్కర రావు, పల్లె సునీల్, సందోలు లక్ష్మణరావు, పట్టాభి దానియేలు, మట్లపూడి ప్రసాదు, కత్తి సుబ్బారావు, పట్టాభి వెంకటేశ్వరరావు, పల్లె సురేష్, మట్లపూడి అజయ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం రిటర్నింగ్ అధికారి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం వంటిదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ జ్యోతి కుమారి అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సభకు డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయజ్యోతికుమారి మాట్లాడుతూ నూరుశాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నపుడే నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వెల్లడించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతివయోజనులు నిరంతరాయంగా జరిగే ప్రక్రియలో ఓటర్లుగా నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ఐ శంకర(రామారావు), వీఆర్వోలు రాంబాబు, భాషా, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలో ప్రదర్శన మానవహారం నిర్వహించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రన తర్లుపాడు గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు తహసీల్దార్ యు.విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై స్థిరమైన విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛా, న్యాయమైన, శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతి ఎన్నికలలో నిర్భయంగా, మతం, జాతి, కులం, కమ్యూనిటీ, భాష లేదా ఏదైనా ప్రేరేపణల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేయండి అని తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెల్ఫేర్ సుధీర్, మహిళ పోలీస్ మాధవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవాని, విఆర్‌ఏ చల్లగాలి చెన్నయ్య, షేక్ రసూల్, నెహ్రూ యూత్ అధ్యక్షులు బి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంగయ్యకు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లాకళాశాల నందు పిహెచ్‌డి డాక్టరేట్ పొందినందుకు శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో అంబవరం, కె.అగ్రహారం పంచాయితీలకు చెందిన పలువురు నాయకులు, అభిమానులు డాక్టర్ వెంగయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత డాక్టర్ బి.వెంగయ్య, నాయకులు పునుగుపాటి రవికుమార్, యన్.సి.మాలకొండయ్య, గుంటిమడుగు వెంకటరామరాజు (భైరవకోన మాజీచైర్మన్), ఓం శివయ్య, వై.సుబ్బయ్య, కె.వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డు అందుకున్న శ్రావణ్ కుమార్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తహసీల్దార్ యం.శ్రావణ్ కుమార్ రాష్ట్ర ఉత్తమ ఏ.ఈ.ఆర్.ఓ అవార్డును అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మల పల్లి కళ క్షేత్రం లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ చేతులు మీదుగా ఉత్తమ ఎ.ఈ.ఆర్.ఓ అవార్డును తహసీల్దార్ యం.శ్రావణ్ కుమార్ అందుకున్నారు. అవార్డు రావటానికి సహకరించిన దర్శి మండల ఓటర్లకు, ప్రజలకు తహసీల్దార్ శ్రావణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రథమస్థానం కైవసం చేసుకున్న నగరం కళాశాల



నగరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ (మెన్) పోటీలు శనివారం ముగిశాయి. గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి ఆరు కళాశాలలు పాల్గొనగా నగరం ఎస్‌విఆర్ఎం కళాశాల (ప్రథమ), బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల (ద్వితీయ), గుంటూరు ఆర్‌విఆర్‌జెసీ ఇంజనీరింగ్ కళాశాల (తృతీయ) బహుమతులు సాధించారు. యూనివర్శిటీ అబ్జర్వర్‌గా డాక్టర్ డి. సూర్యనారాయణ, కోఆర్డినేటర్లుగా డాక్టర్ ఎన్. శేషగిరి, డాక్టర్ ప్రీతం ప్రకాష్‌లు పాల్గొని యూనివర్శిటీ స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరంతా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరపున బెంగళూరు నార్త్ యూనివర్శిటీ, బెంగళూరులో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. విజేతలకు బహుమతులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్, పరిటాల యూత్ అధినేత దండమూడి ధరణికుమార్, అకడమిక్ డైరెక్టర్ వివి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి, అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, పి. వెంకటనారాయణ, సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఆయా కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: అడ్వకేట్ సుబ్బయ్య



నిజాంపట్నం, మేజర్ న్యూస్: సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి అని హైకోర్టు అడ్వకేట్ మునిపల్లి సుబ్బయ్య అన్నారు. శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అడ్వైజర్ బోర్డు ఆంధ్ర ప్రదేశ్ సభ్యుడు ఎం. ఓంకార్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నదు విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుబ్బయ్య పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహనతో ఉండి సమాజానికి మేలు జరిగే విధంగా దోహదపడాలన్నారు. నేషనల్ హెూమం రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు వంశీ తేజ తెలుగు మేరకు ప్రతి పాఠశాల నందు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

## జడ్పీ పాఠశాలలో రాష్ట్ర సామాజిక తనిఖీ




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పీఎం పోషణ సమగ్ర శిక్షణలపై సామాజిక తనిఖీ బృందం వారు ఈనెల 23, 24వ తేదీలలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 28 రకాల రిజిస్టర్లు, డాక్యుమెంట్స్ ను పరిశీలించడం జరిగింది. 24వ తేదీన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను రుచి చూడటం, పరిసరాల పరిశీలన, మరుగుదొడ్ల పరిశీలన, నీటి సరఫరా మరియు త్రాగునీటి సరఫరా మొదలగు వాటిని పరిశీలించడం జరిగింది. 25వ తేదిన సామాజిక తనిఖీ బృందం వారు గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభకు స్కూల్ హెడ్మాస్టర్ నాగభూషణ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఎం.ఇ.ఓ. జింకా వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.దిలీప్ కుమార్, పి.ఓబులేసు డిఆర్పిఎస్ తమ తనిఖీ నివేదికను చదివి వినిపించడం జరిగింది. గ్రామ సభలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, విద్యార్థుల భోధన, అభ్యసన తదితర అంశాల గురించి చర్చించారు.

## దాతృత్వాన్ని చాటిన కేతగుడిపి సర్పంచ్ పెద్దమస్తాన్




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కేతగుడిపి గ్రామంలో ఎస్సీ పాలెంలోని బేతం కోటయ్య అనారోగ్యంతో శుక్రవారం రోజున మరణించడం జరిగినది. ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ బ్రదర్స్ రూ.5వేలు, డిపియం యూత్, మెంబెర్స్ రూ.8500వేలు గ్రామ పెద్దల సమక్షంలో, డిపియం యూత్ అందరు కలసి సర్పంచి చేతులమీదుగా వారికి అందజేశారు.

## నాగేశ్వరరెడ్డికి శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో యర్రగొండపాలెం ఐటీ విభాగం నియోజక వర్గం నాయకులు దుద్యాల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు దొండేటి నాగేశ్వర రెడ్డిని తన ఆఫీస్‌లో యర్రగొండపాలెం ఐటీ విభాగం నాయకులు కలిసి శుభాకంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అల్లు సదా శివారెడ్డి, యేరువ శివా రెడ్డి, జిల్లెల రామకృష్ణా రెడ్డి, అల్లు నరేంద్ర రెడ్డి, చేమికెల బ్రహ్మానందా రెడ్డి, దూద్యాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు జుబ్బాలు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్న చిన్న మేసేజ్ పెడితే అందుబాటులో ఉండి తమ వంతు సహకారం అందిస్తామని చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపర్నెంట్ సుభాషిణి మాట్లాడుతూ చీరాల నియోజక వర్గంలో సేవ దృక్పథం కలిగిన నాయకులు వుండడంతో ఆసుపత్రిలో చిన్న పాటి సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, అనుమకొండ కిషోర్, తన్నీరు ప్రసాద్, రాము, సుబ్రమణ్యం, విజయ భాస్కర్, వీర మహిళలు వీరమ్మ, తోట కోటేశ్వరి, నాగలక్ష్మి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## హాలిమాకి నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు



కర్లపాలెం, మేజర్ న్యూస్.బాపట్ల నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రఫి భార్య హాలిమా పార్థివ దేహానికి నివాళులర్పించిన శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు. అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్నారు.కర్లపాలెం ఎంవీరాజుపాలెంకు చెందిన బాపట్ల నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రఫీ భార్య హాలిమ శుక్రవారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఫీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. అంత్యక్రియ ఊరేగింపు కార్యక్ర మంలో పాల్గొని స్వశానం లో జరిగిన అంత్యక్రియ ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,నక్కల వెంకటస్వామి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాష,జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర,ఖాజా పాల్గొన్నారు



## బిట్స్ - విద్యాసంస్థలో జాతీయ ఓటర్ల దినోత్సవం

పొదిలి, మేజర్‌న్యూస్:మండలంలోని కంభాల పాడు బెల్లంకొండ విద్యాసంస్థల ప్రధాన ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యాసంస్థలు అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశమని, ఓటు హక్కుకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా పేరు నమోదు చేయించు కోవాలని డబ్బు, మద్యం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే భారత రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకుంటామని దైవ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రాచార్యులు డాక్టర్ నారపుశెట్టి నాయుడు,తోట శ్రీనివాసులు, అధ్యాపకులు మేప్రూన్నీసా, టి.దాసు లయ్య, కుమారీ హమీదా, ముద్దుల లక్ష్మీకుమారి, కుమారీ ముల్లంగి ప్రణీత, దాక్షాయణి, జ్యోతి నేలటూరి డిబ్బారెడ్డి, జి.భార్గవ నాయుడు, పఠాన్ అబ్దుల్ రహ్మాన్,ఎస్ కె.రఫీ, యుద్ధం మహేష్, కుప్పాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ వాలంటీర్ టీచర్స్‌కు పుస్తకాలు పంపిణీ




పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాల యంలో శనివారం ఉల్లాసు ప్రోగ్రాం పైన వాలంటీర్ టీచర్లుకు వాచక పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ద్వారా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్ష్యరాశులైన మహిళలకు స్వచ్ఛందంగా చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్ టీచర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మండలం నందు డ్వాక్రా మహిళలలో ఉన్న 1039 మంది నిరక్షరాశు లయిన మహిళలకు మార్చి 31 లోపు వారికి చదువు నేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ చెన్నారెడ్డి అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏటీఎం గోపాల కృష్ణ, సీసీలు రాజయ్య,వెంకటరెడ్డి,మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా, వివో ఏ లు, వాలంటరీ టీచర్ లు పాల్గొన్నారు.

## అర్హులైన అందరూ ఓటర్లుగా చేరాలి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసు కోవాలని తాసి ల్దార్ కే.రవిబాబు పిలుపునిచ్చారు.




సంబంధిత బిఎల్‌వోలను సంప్రదించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు ఓటర్లుగా చేరాలని ఆయన కోరారు.

# ఓటర్లందరూ నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జాతీయ ఓటర్ల దినోత్సవంలో జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్క ఓటర్ తన హక్కు వినియోగించు కోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. 'జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని' పురస్కరించుకుని శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఓటింగే అతి పెద్ద పండుగ అని అన్నారు. ఓటర్లందరూ నిష్పక్షపాతంగా తమ హక్కును వినియో గించుకోవాలని అయన పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంత ఓటర్లు కూడా మరింత చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను జాయింట్ కలెక్టరు సన్మానించారు. తొలిసారి ఓటర్లుగా నమోదైన వారికి గుర్తింపు కార్డులను అందిం చారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేసారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ఢిల్లీ నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్




కుమార్ ఇచ్చిన సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీక్షించారు. ఓటర్లలో అవగాహన పెంచేలా ఏర్పాటు చేసింగ్ ఫ్లెక్సీపై జాయింట్ కలెక్టరు. ఇతర అధికారులు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, డిపివో వెంకట నాయుడు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్ధ సారధి, డిఆర్‌డిఏ, మెప్మా పిడి రవి కుమార్, ఆర్ఐవో సైమన్ విక్టర్, డిఈవో కిరణ్ కుమార్, ఒంగోలు కమిషనర్ వేంకటేశ్వర రావు, ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం. నాగేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ప్రొఫెసర్ మూర్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా జరుగు తున్న 75వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సెమినార్ హాల్ నందు ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్శిటీ అధికారులను ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ సభా వేదికపైకి ఆహ్వానించారు. ఈసమావేశానికి ఆంధ్రకేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ భారతావనిలో ఎన్నికల నిర్వహణ అనేది పెద్ద ప్రహసనమని, ఇందు కోసం భారత ఎన్నికల సంఘం రమారమి ఆరు మాసాల ముందు నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ పిల్లి వెంకట రావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 3న నెల్లూరులో సిపిఎం మహా ప్రదర్శన, బహిరంగ సభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీ నెల్లూరులో జరిగే మహాప్రదర్శన, బహిరంగ సభకు జిల్లా ప్రజలు తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరు లో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఆ మహాసభల పోస్టర్‌ను శనివారం సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కే మాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు ఆవిష్కరించారు.

అనంతరం విఆర్సి మైదానంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ప్రదర్శన, బహిరంగ సభలలో జిల్లా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఆఫీస్ ప్రారంభోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో సాయి ప్రాపర్టీస్ ప్రాజెక్ట్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ ఇస్తర్ల శంకర్ ఆధ్వర్యంలో నూతనంగా సాయి ప్రాపర్టీస్ ప్రాజెక్ట్ లిమిటెడ్ కంపెనీ ఆఫీస్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. జవహర్ చేతుల మీదగా ప్రారంభించారు. సాయి ప్రాపరిటీస్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ కంపెనీ డైరెక్టర్ రత్న కుమార్ పాల్గొని మాట్లాడుతూ తమ కంపెనీ వెంచర్‌లు గురించి, ఎర్రచందనం సాగు ఆదాయం గురించి, క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రముఖ పారిశ్రామిక వేత్త చలువా దీ బదరీ నారాయణ, డాక్టర్ బి.రాహుల్, చీమకుర్తి జడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పునాటి వెంకటరావు, తెల్ల




మేకలగాంధీ, కందిమల్ల గంగాధర్, ఆముదాలపల్లి రాం బ్రహ్మం, ఎం. వి. రమణారావు, పాటిబండ్ల గంగయ్య, పేరం శ్రీనివాసరావు, షేక్ ఖాదర్ బాషా, బత్తుల మల్లికార్జున, గాదంశెట్టి హరినాథ్,ఇస్తర్ల ఏడుకొండలు కూడల మాల కొండయ్య,మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, బక్క రత్నం, యలమంద బాబు, కాలం వెంకటేశ్వర్లు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనిధి రుణాల వసూళ్ల పై దృష్టి సారించాలి

### ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: స్త్రీ నిధి రుణాల వసుళ్లపై దృష్టి సారించాలని ఏరియా కోఆర్డినేటర్ ఓ.సుధాకర్ రావు కోరారు. శనివారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో జరిగిన మండల సమైక్య సమావేశం మరియు వివోఏల రివ్యూ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పొదుపు గ్రూపుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీఎం బి సుధాకర్, సిసిలు సాయిలు, లక్ష్మీరెడ్డి శ్రీనిధి మేనేజర్ సులోచన మేడం, మండల సమైక్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, అకౌంటెంట్ నాగమణి,ఎఫ్ పిఓ, అకౌంటెంట్ అరుణకుమారి మరియు గ్రామ సంఘ ఓ బి లు గ్రామ సంఘ వివోఏలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును యువత వినియోగించుకోవాలి

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి



పొదిలి,మేజర్ న్యూస్: ఓటు హక్కును యువత వినియోగించుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించి న జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని గునుపూడి మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైంద న్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిషనర్ శ్రీనివాస రావు, తహసీల్దార్ కృష్ణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గోని విద్యార్థులకు ఓటు గురించి అవగాహన కల్పించి ఓటు యెక్క విలువ గురించి వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చెపించారు. ఉపాధ్యా యులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించబడిన వ్యాస రచన క్విజ్, వక్తృత్వ పోటీలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనపరిచారు. బి.నిహారిక(ప్రథమస్థానం), షేక్‌నజ్లీన్(తృతీయ స్థానం), నిహారిక (తృతీయస్థానం)లో నిలిచి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా మంచి అవగాహన ఉన్న ప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను విద్యాసంస్థలచైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాం డెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్క రరావు, బి.నరేంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.



జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, పర్చూరు నియోజకవర్గ ప్రజల
అభిమాన నాయకులు మా యంగ్ & డైనమిక్ లీడర్
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday BOSS
కోటపాటి సురేష్
టి.డి.పి. నాయకులు, కోనంకి
పర్చూరు నియోకవర్గం, బాపట్ల జిల్లా.




జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యశ్రామికులు, పర్చూరు నియోజకవర్గ ప్రజల
అభిమాన నాయకులు మా యంగ్ & డైనమిక్ లీడర్
బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,
మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
మిన్నెకంటి రవికుమార్
తెలుగుదేశం పార్టీ నాయకులు
నాగరాజుపల్లి, పర్చూరు నియోజకవర్గం

## దోమల నివారణ అవగాహన కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా మలేరియా అధికారి ఎం గోపీనాథ్ బాపట్ల పట్టణంలోని దైత వారి వీధి 5వ వార్డు, బేతనీ కాలని పరిధిలోని రామకృ ష్ణాపురం 1వ వార్డులలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వ హించారు. పర్యటనలో మలేరియా అధికారి మున్సిపల్ సిబ్బందిచే నిర్వహించబడుతున్న పారిశుద్ధ కార్యక్రమం పర్యవేక్షించి కాలువలలో పూడిక తీసివేత, దోమ లార్వాలను గుర్తించి లార్వా నిర్మూలన మందులను పిచికారి చేయించారు. వీటితో పాటుగా ఆరోగ్య సిబ్బందిచే గృహముల లోపల ఉన్న నీటి నిలువ తొట్లు, రోళ్ల పూల కుండీలు ,పారవేసిన బాటిల్లు, కొబ్బరి టెంకలు, ఇతర గృహ పరికరాలలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి లార్వా నిర్మూలన ద్రావణంతో శుభ్రం చేశారు. ప్రజలకు దోమ పుట్టుక, నివాసం, వాటి వలన వచ్చు జబ్బుల గురించి అవగాహన కల్పించారు. మునిసిపల్, ఆరోగ్య సిబ్బందికి చేయూతనందించి బాపట్ల పట్టణంలో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను అరికట్టటంలో సహకారం అందించవలసిందిగా ప్రజలను కోరారు.

## జిల్లా నూతన బిజెపి అధ్యక్షుడు శెగ్గంని కలిసిన నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్ప్రింగ్ బోర్డు స్కూల్ నందు నూతనంగా ఎన్నికైనటువంటి భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు అధ్య క్షునిగా పాల్గొని రాజ్యాంగం ఆవశ్యకతను వివరించడం జరిగింది. అలాగే డాక్టర్ భారతరత్న అంబేద్కర్ రాజ్యా ంగం నిర్మాణ కొరకు ఏ విధంగా కృషి చేశారో అప్పటి నుంచి రాజ్యాంగం విలువలను భారతదేశ ప్రజలు ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారో విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. పిడతల ఫౌండేషన్ చైర్మన్ మరియు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలిసే విధంగా ఉండే అమౌంట్సు అందజేసి శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసిం హులు, గిద్దలూరు సుబ్బరాయుడు, షేక్ ఖాదర్ బాషా, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంతో షూటింగ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మీడియా ఆర్టిస్ట్స్ వారి ఆధ్వర్యంలో 'గ్రామీణ వైద్యుల' సేవ గురించి ఈ నెల 24, 25 తేదీలలో జరుగుతోంది. గ్రామీణ వైద్యులు అందించే సేవలను ఇతి వృత్తంగా అక్కలరెడ్డి పల్లి, కె.ఎస్.పల్లి, స్థానిక నల్లబండ జంగాల గుడిసెల ప్రాంతాల్లో షూటింగ్ చెయ్యడం జరిగింది. గ్రామీణ వైద్యులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలు పేద ప్రజలకు అంకితమయ్యే సన్నివేశాలను ఆర్‌యమ్ పిపిఎంపిలతోనే చిత్రీకరించారు. రిపబ్లిక్ డే రోజు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌కు సంబంధించిన సన్నివేశాలతో చిత్రీకరణ పూర్తి అవుతుందని ఎస్ఎం బాషా తెలిపారు. ఈ లఘు చిత్రానికి గీత రచన, గానం గుర్రాల విజయభాస్కర్, సంగీతం జెయస్ రంజిత్ కుమార్ త్వరలో టెక్నికల్ వర్క్ పూర్తి చేసుకుని పట్టణ ప్రముఖులతో ఓపెనింగ్ కార్యక్రమం జరుగుతుందని ఈ ప్రోగ్రామ్ ఇంచార్జి ఆర్ఎంపి ప్రసాద్ తెలిపారు.

# త్రైమాసిక పన్ను ముందుగానే చెల్లించాలి: డిటిఓ



బాపట్ల మేజర్ న్యూస్: సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు గాను ఈ త్రైమాసిక పన్నును వారం రోజులు ముందుగానే చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 36 వ జాతీయ రహదారి మాసోత్సవాలు భాగంగా బాపట్ల పట్టణం ఎన్జీవో రిక్రియేషన్ సెంటర్ లో ప్రజలకు, వాహనాల యాజమా న్యానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిఓ పరంధామ రెడ్డి మాట్లాడుతూ 31.03.2025 క్వార్టర్ కు సంబంధించి ఈ నెల 31 లోపు చెల్లించవలసిన పన్నులను నేషనల్ సాఫ్ట్ వేర్ (ఎన్ ఐ సి) ద్వారా చెల్లించ వలసి ఉన్నందున ఇ .కె .వై .సి, మండల్ మాపింగ్ లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వాహన యజమానులను కోరారు. లేని యెడల పన్ను చెల్లించుట వీలు కాదని అన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో వాహన కేసులు బకాయి ఉన్న యెడల పన్ను చెల్లించుట వీలు కాదని వాటిని వెంటనే క్లియర్ చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయాలను దృష్టి లో ఉంచుకుని ఆఖరి రోజు వరకు వేచి ఉండకుండా సాంకేతిక సమస్యలను అది కంచేందుకు గాను వారం రోజులు ముందుగానే ఈ త్రైమా సిక పన్నును చెల్లించాలని రవాణా వాహన యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంవీ రంగారావు, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, యూని యన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణవేణి స్కూల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు జాతీయ ఓటర్ల దినోత్సవం వేడు కలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ కార్యాలయం వీఆర్‌ఏ షేక్ ఖాజా నాయబ్ రసూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం విశిష్టతను పిల్లలకి వివరించడం జరిగింది. అనంతరం వీఆర్‌ఏ ఖాజా నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఓటు విశిష్టతను పిల్లలకు అవగాహన కల్పిం చడం జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం వారు పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకట లక్ష్మి, పర్వీన్, రిహానా, సువర్ణ రేఖ, కరిమున్నిసా, అంజలి, రమాదేవి, మంజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాతను గజమాలతో సన్మానించిన ఎంఈఓ నిరంజన్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం ఉప్పరపాలెం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ను అకాస్మిక తనిఖీ చేశారు ఎంఈఓ నిరంజన్. తనిఖీలు భాగంగా పాఠశాల విద్యార్థుల హాజరు పట్టిక మధ్యాహ్న భోజన హాజరు పట్టిక క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అసౌకర్యం కలగకుండా చూడాలని పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని సూచనలు చేశారు. దాతల సహకారంతో మౌలిక వసతుల కల్పన గూర్చి అభినందించారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు విద్యార్థులకు కావాల్సిన అవసరాలను తీర్చడానికి అని సమకూరుస్తున్న దాత ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి పానకాల రాయుడు ను పాఠశాల, విద్యాశాఖ అధికారుల తరపున యజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాయుడు అందిస్తున్న సేవలు తెలుసునని, ఇలాగే పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురం వెంకట సాంబశివరా వు, ఉపాధ్యాయులు రఫీ, ప్రసాద్ రావు, శ్రీమన్నారాయణ, ఎస్ ఎం స చైర్మన్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం సజీవ పత్రం



బాపట్ల, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఒక ఆశా దీపంగా తరతరాల వారికి దారి చూపుతుంది.సమస్త సమస్యలకు పరిష్కారం అందిస్తుంది.సమున్నత జీవితానికి స్ఫూర్తినిస్తుంది. స్వేచ్ఛ, సమానత్వాలకు పెద్దపీట వేస్తుంది. సౌభ్రాతృత్వం, సమన్యాయాలను ప్రబోధిస్తుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి చెప్పారు. అగ్రానోమి ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీరేఖ ప్రసంగిస్తూ విద్యా ర్థులు రాజ్యాంగ స్ఫూర్తి అలవారుచుకోవాల న్నారు.ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవడం, వాటిని ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. రాజ్యాంగ నీతిని పాటిస్తూ, అందరూ రాజ్యాంగానికి విధేయులై ఉండాలని కోరారు.రాజ్యాంగ 75 వసంతాల వేడుకలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలలో జరిగాయి. విద్యార్థులు రాజ్యాంగ పీఠిక ను పఠించి, ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సభలో తెలుగుకీర్తి జాతీయ పురస్కారం అందుకొన్న రచయిత అడుసుమల్లి మల్లికార్జున ను ఫోరం తరుపున సన్మానించారు.కార్యక్రమం లో అధ్యాపకులు డాక్టరు అక్షయ్,చిత్రకారుడు జీవి, నాయకులు కరణం రవీంద్ర,, సహదేవుడు, గురజాల శ్రీనివాస రావు, చినభూషనం పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపాలి: పి.స్వరూపరాణి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపించడమే కాక అప్పుడప్పుడు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని పరీక్షలు చేయించుకోవాలని వ్యవసా య కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.స్వరూప రాణి అన్నా రు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ద్వారా చీరాలకు చెందిన అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ సిబ్బం దిచే నిర్వహించబడిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తూ ఆమె ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. చీరాల లో నూతన ంగా స్థాపిం చిన ఆధునిక అపోలో హాస్పిటల్ డాక్టర్లు వ్యవసా య కళాశా లలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీ యమన్నారు. గైనకాలజిస్ట్ కావ్య రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ రంగనాథ్ రెడ్డి, డెంటల్ డాక్టర్ సజిని, జనరల్ మెడిసిన్ డాక్టర్ గోపి వర్మ తదితర వైద్యులు, వారి సిబ్బంది కళాశాల బోధన, బోధనేతర, విద్యార్థిని విద్యా ర్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి మందులివ్వడమే కాక తగు సూచనలు చేశారు. ఎన్. ఎస్. ఎస్. అధికారులైన డా.కె.శ్రీనివాసులు, డా.సి. సంధ్యారాణి, డా.కె.విజయ్ ప్రకా ష్, డా.విజయ్ కుమార్, డా. ఏ.జే.సువర్ణ లత పాల్గొన్నారు.

## బీజామృతంతో రైతులకు మేలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తే విత్తనాలు త్వరగా మొ లకెత్తుతాయి భూమి ద్వారా విత్తనము నుండి సంక్రమించే తెగుళ్లను అరికట్టవ చ్చు రోగ నిరోధక శక్తి కూడా పెరుగు తుంది 40 రోజులు పాటు విత్తనాన్ని కాపా డుతుందని ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ పి.నరసింహులు తెలి పారు. మండలంలోని తూర్పు గంగవ రం గ్రామ ంలో ప్రకృతి వ్యవసాయ రైతు దుద్దుకూరి శ్రీనివాసుల రెడ్డి 100 కేజీల నువ్వులకు బీజామృతం సామూహికంగా తయారు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## గంగవరంలో మాంసం విక్రయాలు బంద్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామంలో ఎటువంటి మాంసాహార విక్రయాలు జరుపకూడదని పంచాయతీ కార్యదర్శి అజయ్ కీర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జంతువధశాలలు, చేపల మార్కెట్, చికెన్ షాపులు, అన్ని రక ముల మాంసం విక్రయాలను ఆదివారం మూసివేయవలసినదిగా ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బట్టు విద్యాసంస్థలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోని భ్రమరాంబ మల్లిఖార్జున డిగ్రీ కళా శాలలో శనివారం జాతీయ ఓటర్ల దినో త్సవ కార్యక్రమం నిర్వహించారు. కళా శాల చైర్మన్ బట్టు రమణ రెడ్డి మాట్లా డుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని అన్నారు. తమ బాధ్యతను గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బెంజిమెన్ , కాశి రామ్ నాయక్, పవన్ కుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ విద్యాల యం నందు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మా మాట్లాడుతూ 18సంవత్స రాలు వయస్సు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని ప్రజా స్వామ్య పరిరక్షణ ఓటుతో సాధ్యమని ఓటు అనే ఆయుధం దేశసమగ్రతకు సమాజాభివృద్ధికి దిక్సూచి అని తెలిపారు. అనంతరం విద్యార్థినులచే ఓటుహక్కు పొందడం వినియోగించడంపై ప్రదర్శన నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేష్మ, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు శెగ్గంకు ఘన స్వాగతం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం బిజెపి పార్టీ ఆఫీసులో బిజెపి నాయకులు సెగ్గం శ్రీనివాసరావు నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పరిచయ కార్యక్రమంకు మొట్ట మొదటగా యర్రగొండపాలెంకు వచ్చారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం 5 మండలాల బిజెపి అధ్యక్షులు పెద్ద దోర్నాల బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, పెద్ద ఆరవీడు, బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, 5 మండలాల నుండి బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. జిల్లా నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా శాలువాలతో, పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు.

## జర్నలిస్టు కుటుంబానికి వాకర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్ఆర్‌పియం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమోదగిరిపట్నం, సిలోన్ కాలానీలో గల సీనియర్ పాత్రికే యు డు, కీ.శే.కొల్లిమర్ల సాంబశివరావు స్వగృహం నందు వారి కుటుంబ సభ్యులకు వాకింగ్ సభ్యుల ఆర్థిక సహ కారంతో రూ.26వేలు అందజేసి, ప్రగాఢ సానుభూతిని తెలియ చేశాము. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామ కృష్ణ, సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, డాక్టర్, మద్దాల వెంకట రమణారావు, గుర్రం బదరీనాథ్, దోగు పర్తి వెం కట సురేష్, చింతా రమేష్, గుద్దంటి రమేష్ బాబు, కొమ్మూరి వీరాంజనేయులు, రాధాకృష్ణ, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రం నిజాంపట్నం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులతో ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలి అని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ కౌన్సిలర్ వితేఖరి మోపిదేవి ఓంకార్ మాట్లాడుతూ బావి భారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్రాన్ని ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు అని ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలబెట్టేందుకు వినియోగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్, సైన్స్, ఉపాధ్యాయులు ప్రసాద్, రామకృష్ణ లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఓటు ఏ విధంగా వేయాలి ఓటు వేసే క్రమంలో ఎవరెవరు ఏ విధంగా స్పందిస్తారు విషయాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు.

## నేడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు ఎంపీడీ ఓ కార్యాలయం వద్ద ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా ఉదయం 9 గంలకు జాతీయ పతాక ఆవిష్కరణ, జెండా వందన కార్యక్రమం ఉంటుందని ఎంపీడీ ఓ ఎస్ వెంకట రమణ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీ టీ సీ లు, మండల మరియు స్థానిక ప్రజాప్రతినిధులు,అన్నిశాఖల అధికారులు,సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ (సిడబ్ల్యుఎస్) సంస్థ ఆధ్వర్యంలో దోర్నాల మండలంలోని శ్రీశైల సదనం నందు మండల స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, ఆర్ఓఎఫ్ ఆర్ కోఆర్డినేటర్ బి.మంతన్న, ఐటీడీఏ, ఎస్కె లాలా అహ్మద్ టిఏ ఐటిడిఏ పాల్గొని వ్యవసాయంలో ఏకపంట వద్దు పలు పంటల విదానానికి మొగ్గు చూపాలని ఆహార పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంలో ముందుకు సాగాలని అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్నటువంటి పండ్ల తోటల పెంపకం, పశువుల షెడ్లు జన్మన్ రేగ మొబైల్ యాప్ గురించి వేతన దారుల హక్కుల గురించి వ్యవసాయ అనుబంధ పనుల



గురించి వ్యక్తిగత లబ్ధినిచ్చే పనుల గురించి మాట్లాడటం జరిగింది. ప్రతి ఒక్కగిరిజన రైతు కూడా పొలాలను బీడు భూములుగా ఉంచకుండా ఆహార పంటలు వేసుకొని సాగులోకి తీసుకురావాలని అన్ని రంగాలలో చెంచు గిరిజనులు అభివృద్ధి చెందాలని భూమని మంతన్న తెలియచేశారు. కార్యక్రమంలో సిడబ్ల్యుఎస్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కె.బాలరాజు, నాగ పుష్పలత, వెలుగు వి.ఓ.ఏ వెంగయ్య, వై.చెర్లోపల్లి పంచాయితీ నల్లగుంట్ల పంచాయతీలోని చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి రాజీనామాతో జగన్ పాపాలపుట్ట పగిలింది

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఎన్నో పాపాలు చేసిన ఎ-2 విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రను దోచుకున్న ఆర్థిక నేరగాడు రాజకీయాల నుంచి తప్పు కోవడం మంచిదేనని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అంజనేయులు అన్నారు. రాజకీయాల నుంచి తప్పు కుంటున్నట్టు ఎ-2 సాయిరెడ్డి చేసిన ప్రకటనపై శనివారం అంజనేయులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. సాయిరెడ్డి ప్రకటన వైసీపీ దివాలా కోరుతనానికి నిదర్శనమని అంజనేయులు అన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడలేని వారు రాజకీయాలకు స్వస్తి చెప్పడమే మంచిదని ఆంజనేయులు అన్నారు. రాజీనామాతో ఆయన చేసిన పాపాలు ఆర్థిక నేరాలు దోపిడిలు కబ్జాలు పోతాయను



కోవడం పొరపాటని రాజకీయ నేతలకు ఇదొక మంచి గుణ పాఠం కావాలని ఆంజనేయులు హెచ్చరించారు. కాగా రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ఎ-2 సాయిరెడ్డి నిన్న చేసిన ప్రకటన రాజకీయాల్లో పెనుసంచలన మైందని ఆ ప్రకటన ప్రకారం నేడు ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. ఇకపై తాను ఏ పార్టీలోనూ చేరబోనని వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు. ఆయన పదవీ కాలం మరో మూడేళ్లు ఉండగానే ఈ నిర్ణయం తీసుకోవడం చోచనియం అన్నారు.

## భూముల రీసర్వేపై గ్రామసభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టు కింద చేపట్టనున్న భూముల రీసర్వేపై రైతులు అవగాహన కల్పించడానికి మండల ఇంచార్జి తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కొండబోయినపల్లె రెవె న్యూ గ్రామంలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రీసర్వేకు రైతులు సహకరించి వివాదాలకు తావులేకుండా తమభూ ములకు సంభందించి ఆధారాలతో హద్దులు ఏర్పాటు చేస్తామని



అదేవిధంగా రీసర్వే రైతులకు ఉపయోగకరం అని తెలి పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ డి.బ్రహ్మానందరెడ్డి, విఆర్వో షేక్ షరీఫ్, సర్వేయర్లు గురుప్రసాద్, శ్రీరామ్, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# దళిత బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రాష్ట్రంలో దళిత బహుజనల రాజ్యస్థాపన కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూడి కృష్ణ స్వరూప్ అన్నారు. చీరాల అంబేద్కర్ భవన్‌లో దళిత బహుజన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన దళిత బహుజనలు వెనకబడే ఉన్నారన్నారు. దేశంలో చూసిన రాష్ట్రంలో చూసిన పేద వర్గాలు రాజ్యాంగం కల్పించిన హక్కులు కూడా పొందలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనాదికాలం నుంచి అగ్రకుల పెత్తందారుల పార్టీలతో రాష్ట్రంలో పేద ప్రజలు సమస్యలతో



నలిగిపోతున్నారన్నారు. దళిత వర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని ఆయన స్పష్టం చేశారు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జిలానీ, శ్రీనివాసరావు, రవిశంకర్, రత్నం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలులో జాతీయ ఓటర్ల దినోత్సవం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో తహసిల్దారు ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు.స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల వద్ద నుండి రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది,మరియు పాఠశాల ఉపాధ్యాయులు, బాలబాలికలతో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక బస్ స్టాండ్ సెంటర్లో మానవహారం నిర్యహించి ప్రతిజ్ఞ జేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలంటే ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడటం జరిగింది.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని,ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలి అని విద్యార్థులతో ఏవేర్నెస్



కార్యక్రమం నిర్వహించారు. అనం తరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ఎస్ ఐ.ఎం శివయ్య,ఆర్ ఐ తన్నీరు ఆనంద ఫణికుమార్,ఈ వో పి ఆర్ డి. టి ఊహరాణి, వి ఆర్ వో కాళీ కృష్ణ,ఎం జక్రయ్య,హె ఛ్ ఏం.చందలూరి రామకోటేశ్వరావు ఉపాధ్యాయులు సి హ్చ ఉమామహేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.ఐలవరం పాఠశాలలో వి ఆర్ వో కస్తూరి లక్ష్మి అధ్యర్యం లో జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని నిర్యహించారు.

## జల్సాబజార్ రామాలయం వద్ద 'పల్లెనిద్ర'



నిజాంపట్నం, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని నిజాంపట్నం ఎస్సై కే. తిరుపతిరావు సూచించారు. జిల్లా ఎస్పీ తూషార్ డ్యూడి ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిజాంపట్నం జల్సా బజార్ రామాలయం వద్ద శుక్రవారం రాత్రి ఎస్సై తన సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారాన్ని చెడు నడత కలిగిన వ్యక్తులు కొత్త వ్యక్తులు యొక్క కదలికను గురించి సమాచారం పోలీస్ శాఖకు తెలియజేయాలన్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియామకాలు, కోడి పందాలు మరియు పేకాటలు తదితర విషయాల గురించి ఆయా ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి పర్యావరణానికి హానికరమైన కోనోకార్పస్ మొక్కలను తొలగించి డైప్సిస్ మడగాస్కారియెన్సిస్ మొక్కలను నాటారు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ పట్టణ సిఐ కె రాంబాబు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ




చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో శనివారం జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.వెంకటమురళి అదేశాల మేరకు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వో గోపి కృష్ణ ఉద్యోగులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంలో భారత పౌరులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో తెలిపారు.

## హెల్మెట్ లేకపోతే బండి సీజ్

- ఎస్సై సంపత్ కుమార్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని కోర్టు మండిపడిందన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకే హెల్మెట్ బండి కాగితాలు లేకుండా ఎవరూ బండి ఎవరు నడిపిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంపత్ కుమార్ శనివారం తెలిపారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశువులకు ఉచితంగా ఆరోగ్య వైద్య శిబిరం ప్రభుత్వం కల్పించిందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జరుగుమల్లి పశు వైద్యాధికారి జె.శ్రావణి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామాల్లో ఆరోగ్య పశు వైద్య శిబిరం నిర్వహించినట్టు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మేకలకు, దూడలకు వైద్య పరీక్షలు చేసి నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు, పశువులకు ఏమైనా సమస్య లోపించినప్పుడు వెంటనే తమకు సమాచారం అందించాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు, వైద్య సేవల కోసం అందుబాటులో ఉంటానని పశు వైద్యాధికారి శ్రావణి తెలిపారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యానికి చేయూతనివ్వాలని మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని దానిని ప్రతి ఒక్కరూ సద్విని చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదల వాడ చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ ఉపసర్పంచ్ మక్కిన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు. తొలుత స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశా ల వద్ద నుండి ట్రంకు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించా రు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాస్, గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, జింక వెంకటేశ్వర్లు, అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా అధ్యక్షుడు శెగ్గంకి ఘన స్వాగతం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు గిద్దలూరు పర్యటనకు వచ్చిన సెగ్గం శ్రీనివాసులుకి గిద్దలూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న ఆరు మండలాల భారతీయ జనతా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నూతనగా నియామకం అయిన గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, కోమరోలు మండలానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకట రామిరెడ్డిలను స్థానిక సాయి బాబా గుడి ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీలో ఉన్న నాయకులను పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ నరాల శ్రీనివాస రెడ్డి, ఎర్ర గొండ పాలెం ఇంఛార్జి ఎనుముల నాగేశ్వర రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఏస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి, జిల్లా ఒబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదు



ల్ల,రాష్ట్ర బి సి సంఘాల కన్వీనర్ కెతి గుట్ల సుబ్బా రాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,యువ నాయకులు కె.కృష్ణ, పట్టణ అధ్యక్షులు ఆల పాటి సాయి చరణ్, బిజెవైయం ఉపాధ్యక్షులు సాయి సంతోష్, సీనియర్ నాయకులు చంద్ర మోహన్, సీనియర్ నాయకులు కె.కాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ట్రెజరర్ నూకల శ్రీనివాసులు, గర్రె శ్రీధర్, కొప్పుల నరసింహులు, మహేష్, దప్పిలి వినోద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజులలో అసెంబ్లీ పరిధిలో ఉన్న నాయకులు పార్టీ మెంబర్షిప్ పెంపునకు, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగింది.

## ఓటు పౌరుల ప్రాథమిక హక్కు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తాళ్లూరులో ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు జెడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటు పౌరుల ప్రాథమిక హక్కు ప్రతి ఒక్కరూ ఓటుని వినియోగించుకోవాలని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే




విధంగా ఓటునే ఆయుధంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు పై అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరపుగుంటలో పశు వైద్యశిబిరం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలంలోని మరపగుంట్ల గ్రామపంచాయతీలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సుమారు మూడువేల గొర్రెలు, మేకలు, 400 వందల గేదెలకు పలు రకాల వ్యాధుల నుండి రక్షణ నిమిత్తం వ్యాక్సినేషన్ చేయటం జరిగింది అంతే కాకుండా ఈ శిబిరం ద్వారా ఇవాళ పాడి రైతులకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే మందులు వెలిగండ్ల పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ



చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి హనుమాన్ సాహెబ్, టీడీపీ నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ రావూరి వెంకట రెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, యడ్ల కొండారెడ్డి మల్లెబోయిన తిరుపతయ్య, మితికెలా బాలయ్య, కేలం చిన్నకేశవులు, పశు వైద్య సహాయకులు జాష్మిన్, షరీఫ్, రసూల్, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో బాపట్ల జిల్లా ప్రాజెక్టుకి నాల్గో స్థానం

బాపట్ల, మేజర్‌న్యూస్: పుదుచ్చేరి లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చూపి బాపట్ల జిల్లా దక్షిణ భారత సైన్స్ ఫేర్ కు సైన్స్ ప్రదర్శన 4వ స్థానానికి ఎంపికైనట్లు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు.సమూహ విభాగంలో సి హెచ్ సాయిరామ్ ధీరజ్, కె వెంకటేష్. జిల్లా పరిషత్ హై స్కూల్,మక్కెన వారిపాలెం వారు రూపొందించిన ప్రాజెక్ట్ మల్టీ పర్పస్ అగ్రి కల్చర్ మెషిన్ ప్రాజెక్ట్ కి 4వ స్థానం పొందినట్లు డీఈవో తెలిపారు.పుదుచ్చేరి విద్యా శాఖ మంత్రి నమః శివాయ ,అసెంబ్లీ స్పీకర్ సెల్వం ల సమక్షంలో అవార్డు పొందినట్లు తెలిపారు.పుదుచ్చేరిలో దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక



ప్రదర్శనకి ఎంపిక కావడం పట్ల డీఈవో హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు రూపొందించిన పాఠశాల విద్యార్థులను గైడ్ టీచర్ కె.మోహనాంజలి, ప్రధానోపాధ్యాయులను డీఈవో పురుషోత్తం జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ ఉప విద్యాశాఖ అధికారులు జి వెంకటేశ్వర్లు, ఏ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్లు దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరులో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15వ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం నుండి కుమ్మరామకట్ట సెంటర్ మీదుగా నగర పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు 2011లో తొలిసారిగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇది ఓటు హక్కు, భారతదేశ ప్రజాస్వామ్యాన్ని జరుపుకునే రోజు అని ముఖ్యంగా అర్హులైన ఓటర్ల నమోదును పెంచడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని




విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలలో గెలుపొందిన వారికి విజేత పత్రాలు అందజేశారు. సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల తహసిల్దారు ఆంజనేయ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల విద్యాశాఖ అధికారి జింకా వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఏడిఏ బాలాజీ నాయక్, ఎన్ఫోర్స్మెంట్ స్వాతి, జిల్లా విఆర్ఓల సంఘం అధ్యక్షుడు వైపి రంగయ్య, బిజెపి నాయకులు గుమ్మా రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. 14వ వార్డులో చైర్మన్ నారపుసెట్టి పిచ్చయ్య పర్యటించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు సైడ్ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తీసుకున్నారు. సైడ్ కాల్వలు, రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని అడిగిన వెంటనే ప్రతిపాదన తీసుకున్నందుకు చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పద్మ రాంగిరి,13 వార్డు కౌన్సిలర్ తిరుపతయ్య శ్రీనాథ్, దొంత శ్రీను గౌడ్, వెంకట నారాయణ, దేవన బాలాజీ, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ దేవ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: మండల రెవెన్యూ అధికారి, ఎ.ఈ.ఆర్.ఓ ఎం శ్రావణ్ కుమార్‌కి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా టిడిపి నాయకులు సన్మానించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తహసీల్దార్ శ్రావణ్ కలిసి శుభాకాంక్షలు అభినందనలను దర్శి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రెండో వార్డు కౌన్సిలర్ వీ.సి.రెడ్డి, తెలుగు యువత నాయకులు గుర్రం బాలకృష్ణ, అంబటి గోవిందరెడ్డి అంబటి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు తహసీల్దార్ కలసి అభినందనలు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌ను సన్మానించారు.

## ఈ-క్రాప్ పొలాలను తహసీల్దార్ పరిశీలన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సూపర్ చెక్‌లో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామంలో పొలాలను తహసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. మండలంలోని ఆర్.ఎస్.కెలో పనిచేస్తున్న విఏఏ రైతుల పంట పొలాలను పరిశీలించి రైతులు సాగుచేసిన పంటలను ఈ-క్రాప్ నమోదు చేస్తారు. ఈ క్రాప్ నమోదు చేసిన పంటలు ఆ సర్వే నంబర్లలో ఈ-క్రాప్‌లో నమోదు చేసిన ప్రకారం పంటలు సాగులో ఉన్నాయో, లేవనని తహసిల్దార్ సూపర్ చెక్ చేశారు. తహసిల్దార్ వెంట వీఆర్వో తేజ, సచివాలయ సిబ్బంది, విఏఏ పాల్గొన్నారు.

# జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన






- పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత
- కష్టపడి చదివి లక్ష్యాన్ని చేధించాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, మేజర్‌న్యూస్: క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించారు. జాబ్ ఫెయిర్‌కు 500 మంది యువతీ యువకులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతి యువకులకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో యువతి యువకులు కష్టపడే చదివేతత్వం ఉన్న ఉపాధి లేని నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ ఎంప్లాయిమెంట్ సెల్ ఒకే రోజు కాకుండా లాంగ్ టర్మ్ సమగ్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. యువతీ యువకుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# వికృత క్రీడలతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్



దర్శి, మేజర్‌న్యూస్: పెట్టుబడులు ఏవని అడిగితే కోడి గుడ్డు కథలు చెప్పే వైకాపా నాయకుల వికృత క్రీడలతో 5 ఏళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేసారని, నాశనమైన ఏపి బ్రాండ్‌ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, యువనేత మంత్రి నారా లోకేష్ అకుంఠిత కృషి వల్లనే సాధ్యపడిందని దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్ -2025 పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన యువనేత ఐటి, విద్య మానవవనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ని గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలసి దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ యువగళం మ్యానిఫెస్టో ద్వారా హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు బాటలు వేస్తూ పుట్టిన రోజున కూడా కుటుంబసభ్యులతో జరుపుకోకుండా ఎముకలు కొరికే చలిలో రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్ ముఖ్యమని ముఖ్యమంత్రికి తోడుగా ఎపి ప్రతినిధిగా సమర్ధవంతంగా పారిశ్రామికవేత్తలను ఒప్పించి భరోసా కల్పించారు. గతంలో పెట్టుబడులు ఎవని అడిగితే కోడి గుడ్డు కథలు చెప్పే నాయకుల వికృత క్రీడతో 5 ఏళ్లలో నాశనమైన ఎపి బ్రాండ్ ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ఐటి, విద్య మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని తెలియజేశారు.

# ఖాళీ జాగా కనిపిస్తే కబ్జానే

- రూ.70 లక్షల విలువైన స్థలంపై అక్రమార్కుల కన్ను
- రెవెన్యూ అధికారుల సహకారం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: విలువైన స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది. ప్రభుత్వ భూములను ఆక్రమించటం తరువాత వాటిని పట్టా పొంది సొమ్ముచేసుకోవటం కొందరికి ఆనావాయితీగా మారింది. పుల్లలచెరువులో ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. ఫిర్యాదులు వస్తేనే గానీ అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదు. కోట్ల విలువైన స్థలాలు పరాధీనమై పోతున్నాయి. ఈ క్రమంలో పుల్లలచెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న కాటి వీరన్న చెరువు వద్ద నుంచి ముస్లిం ఇళ్లకు వెళ్లే దారి కోసం వదిలిన రస్తా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని గత కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా చర్చనీయాంశమవుతోంది. ఈ సెంటర్ లో స్థలం రేట్లు అధికంగా ఉండటంతో అక్రమార్కుల కన్ను ఆ దారి పై పడిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కబ్జాకు సిద్ధమైన ఈ స్థలం విలువ దాదాపు 50 లక్షలు ఉండవచ్చు అని గత రెండు రోజులుగా గ్రామంలో ఆ దారి పైనే చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే దశాబ్దాల క్రితం ఆ దారి అమ్మినట్లు ఆ దారికి పన్ను కడుతున్నట్లు కరెంటు మీటర్ కు దరఖాస్తు చేసుకొని రెవెన్యూ అధికారులపై రాజకీయ ఒత్తిడిని తీసుకువచ్చి ఆ స్థలానికి ప్రొవిజన్ పట్టా కూడా తయారు చేపిస్తున్నారని గట్టిగా వినిపిస్తుంది. ఇందులో టీడీపీ నాయకులతో పాటు వైసీపీ వాళ్లు కూడా చేతులు కలిపి ఎటువంటి ఇబ్బంది ఎదురవకుండా పథకం ప్రకారం జరుగుతున్నట్లు తెలిసింది. దీనిపై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా అటువంటిది ఏమి లేదని దాటవేత సమాధానం ఇస్తున్నారు.

# పశువుల ఉత్పాదక కోసమే పశు వైద్య శిబిరాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: పశువుల ఉత్పాదక కోసమే పశు వైద్య శిబిరాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బేబీ రాణి పేర్కొన్నారు. మండలంలోని మరల పాడు గ్రామంలో శనివారం జరిగిన పశు వైద్య శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పశు ఆరోగ్య నిర్వహణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి పశు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వ్యాధి నిరోధక జాగ్రత్తలు తీసుకోవాలని పసు పోషకులకు ఆమె సూచించారు. ఈ శిబిరంలో 371 పశువులు, కోళ్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 27 గేదెలకు చూడు పరీక్షలు నిర్వహించి పునర్ ఉత్పత్తి సమస్యలున్న పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది.70 దూడలకు, 140 పెద్ద పశువులకు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఉపసంచాలకులు డాక్టర్ జగత్ శ్రీనివాస్, డాక్టర్ అరమ్మిత్రి, కొణిజేడు పశువైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్, పశు వైద్య సహాయసర్వ చికిత్సకులు డాక్టర్ ఎం.సోమశేఖర్, పశు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య విద్య మీడియా అధికారుల సంగం డైరీ ఆవిష్కరించిన టీఎంహెచ్చో



బాపట్ల మేజర్ న్యూస్: హెల్త్ ఎడ్యుకేటర్ మీడియా ఆఫీసర్ల సంఘం డైరీ ని ఆవిష్కరించిన డి. ఎం హెచ్ ఓ.ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేటర్ల మీడియా ఆఫీసర్ల సంఘం డైరీ ని శనివారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్. విజయమ్మ ఆవిష్కరించారు. హెల్త్ ఎడ్యుకేటర్లు, మీడియా ఆఫీసర్లు విధి నిర్వహణ లో అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వానికి, వైద్య, ఆరోగ్య శాఖ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో బి. మరియమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు ఆర్. అరుణ, పి. కోటేశ్వరరావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18ఏళ్ల నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇద్దరు రైతులు కావూరి రామయ్య, మాలంపాటి చంద్రయ్యలను శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, ఓటుతో ప్రధాని, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, పార్లమెంటు సభ్యులు, అసెంబ్లీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది. ఓటు హక్కుతో తమ విలువలను కాపాడుకోవాలని సూచించారు. ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీకాంత్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మాధవి లత, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, వీఆర్వోలు తేజ, దేవా, పీఈటి భవన్నారాయణ, మహిళా పోలీస్ శాంతి ప్రియ, ఉపాధ్యాయులు ఆలీ, కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పుల్లలచెరువు మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ యస్ రాధాకృష్ణ ఎస్సై సంపత్ కుమార్ శనివారం పట్టుకున్నారు. ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ఐటివరం గ్రామానికి చెందిన పార్వపు వెంకట నారాయణ అనే వ్యక్తి ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని పట్టుకుని తరలిస్తుండగా సమాచారం తెలుకున్న పోలీసులు తనిఖీ చేయడంతో 6 క్వింటాల 70 కేజీలు పీడీఎస్ బియ్యం పట్టుబడింది. బియ్యంతో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ రాధాకృష్ణ రిపోర్టు మేరకు వెంకట నారాయణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.వెంకట నారాయణ పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఎస్ఐ సంపత్ కుమార్ చెప్పారు.

## గొర్రెలు, మేకల సంతలో 29 నుండి క్రయ, విక్రయాలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: కనిగిరి సమీపం లోని పాదిలి రహదారి పొగాకుబోర్డు ఎదురుగా ఇటీవల శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డి ప్రారంభించిన గొర్రెలు, మేకలు మార్కెట్ యార్డు నందు ఈనెల 29వతేదీ బుధవారం నుండి కొనుగోలు, అమ్మకాలు జరుగుతున్నట్లు ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు తోడేటిగోపి ఒక ప్రకటనలో గొర్రెల పెంపకందారులకు తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో గొర్రెలు మేకలు కొనుగోలు అమ్మకాలకు పెంపకదారులకు మార్కెట్ యార్డు ప్రాంతంలో అన్నివ సతులు కల్పించినట్లు అదేవిధంగా కొనుగోలు అమ్మకాలకు సంభందించి దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ రికార్డులో నమోదుచేసి రవాణాకు ఇబ్బందులు లేకుండా తగిన రశీదు ఇస్తున్నట్లు కావున కనిగిరి పరిసర ప్రాంతాల గొర్రెలు మేకలు పెంపకందార్లు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ఉపయోగించు కుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తోడేటి గోపి అన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీ




కొండెపి, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొండపిలో రెవిన్యూ అధికారులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత నేషనల్ ఓటర్స్ డే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి మురళితోపాటు ఏవో ఏ.కుమార్ పాల్గొని మాట్లాడారు. ఓటు ప్రాధాన్యత గురించి వివరించారు. ఓటుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గురుకుల విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో ముండ్లమూరు మోడల్ స్కూల్ విద్యార్థిని పి.గాయత్రి ద్వితీయ స్థానం సాధించింది. శనివారం నిర్వహించిన ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుమతి సాధించిన పి.గాయత్రిని, ఆర్ట్స్ విభాగ ఉపాధ్యాయులైన సుబ్బారావు, అశ్వినిని ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎండ్లూరులో పశు వైద్య శిబిరం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు గ్రామంలో శనివారం పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 2243 గొర్రెలు మేకలు, దూడలకు నత్తల నివారణ మందును తాపించి చికిత్సలు అందించారు. 2106 గొర్రెలు మేకలకు, 137 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువైద్యాధికారి డాక్టర్ పి.చిరంజీవి ఆధ్వర్యంలో పశువైద్య శివరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండ్లూరు గ్రామ అభివృద్ధి నాయకులు కరిచేటి సురేష్, గొర్రెలు, మేకలు, పశుపోషకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటు హక్కు దినోత్సవ ప్రదర్శన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటు హక్కు దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన త్రిపురాంతకంలో స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్ మండల పరిషత్ అధికారి మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఘనంగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా భారత రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కాగా విద్యార్థులతో ప్రతిజ్ఞ కూడా చేయించారు విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఓటు హక్కు దాని విలువ గురించి కూడా వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజకుమార్, ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి, ఈవో పిఆర్డి రామసుబ్బయ్య, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవరాజ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముకుంద హరి, విశ్రాంత ఉద్యోగులు మల్లారెడ్డి ప్రసాదు, మరికొందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటు పౌరుల ప్రాథమిక హక్కు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఓటు పౌరుల ప్రాథమిక హక్కు అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. మొదటిగా నిర్వహించిన బైక్ ర్యాలీలో స్వయంగా బైక్ నడిపిన శాసనసభ్యులు వారు పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. అనంతరం నాయుడు బజార్లో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం మహిళలు మ్యాజికల్ చైర్స్ ఆటలో పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రంగవల్లుల, కరాటే, మ్యాజికల్ చైర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ అధికారులు ఎంతో కష్టపడి ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన తీసుకురావడానికి నిర్వహించిన బైక్ ర్యాలీ గాని, రంగవల్లుల పోటీ కానీ, కరాటే విన్యాసాలు గాని, మ్యాజికల్ చైర్స్ ఆటగాని నిర్వహించారని వారిని అభినందించారు. ఓటు పౌరుల ప్రాథమిక హక్కు అని దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, మార్కాపురం ఎమ్మార్వో, మార్కాపురం సిఐ, మార్కాపురం మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు సాంబన్న జన్మదినోత్సవ వేడుక

పర్చూరు, మేజర్‌న్యూస్: విజనరీ లీడర్ పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం ముస్తాబయింది. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి తన పుట్టినరోజును ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ పలు సేవా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. అభివృద్ధి ప్రదాత ఓటమి ఎరగని నేత జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఊరు వాడలో పర్చూరులో సంబరంల నిర్వహించేందుకు శ్రేణులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా జన్మదినోత్సవ వేడుకలను పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ క్యాంపులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఉచిత జనరల్ వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం, క్యాన్సర్, వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరం, స్కానింగ్ పరీక్షలు, ఉచితంగా మందులు అందించనున్నారు.

### ఉచితంగా వైద్య శిబిరం...

ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా పందులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ , గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. వీటితోపాటు ఎకో ,స్కానింగ్ పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పరీక్షలు చేసేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు.

### ఉచిత మెగా కంటి వైద్య శిబిరం....

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో

## వేడుకలకు ముస్తాబైన ఏలూరి క్యాంప్ కార్యాలయం

ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు అందించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ...

ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 80 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిలను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సైకిల్ అందించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సైకిల్స్ అందించాలని చర్యలు చేపడుతున్నారు. 20 మందికి ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిళ్ళ ను అందజేశారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలు, అందించేందుకు ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారు. సుమారు 300 మందికిపైగా వీటిని అందించేందుకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తొలి విడతలో వీటిని అందించనున్నారు.

### మెగా రక్తదాన శిబిరం...

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ నెల 26వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఇందుకోసం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.



### గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ప్రారంభం...

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖ మాత్యులు అనగానే సత్య ప్రసాద్ ,విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు ఫౌండేషన్ను ఆవిష్కరించనున్నారు. ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నారు. అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఎలమంచిలి ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ను ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రారంభించనున్నారు.

### ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ .....

పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ను నిర్మించారు అలాగే అవుట్డోర్ జిమ్ ను సైతం ఏర్పాటు చేస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించనున్నారు.

### భారీ ఏర్పాట్లు...

అభిమాన నాయకుడు జన హృదయ నేత ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం నేపథ్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా భారీ షామీయానాల, ఎల్ఈడి స్క్రీన్లు, వాటర్ బాటిల్స్, భారీ ఎత్తున అన్నదాన ఏర్పాట్లు చేపడుతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి.

# తాజా గణాంకాలతో డిడిఆర్ సి సమావేశానికి హాజరు కావాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల అభివృద్ధిపై సమగ్ర వివరాలతో డి డి ఆర్ సి సమావేశానికి అధికారులు తాజా సమాచారాన్ని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. డి డి ఆర్ సి సమీక్ష నిర్వహణపై మందస్తు సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన నిర్వహించారు. పి పి టి నివేదికను పరిశీలించారు. సమాచారం సమగ్రంగా ఉండాలని పలు సూచనలు చేశారు.ఇంటింటి ప్రజారోగ్య సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 66,946 గృహాలలో ఆరోగ్య సర్వే పూర్తి చేశామన్నారు. ఏ కుటుంబాన్ని వదలకుండా ప్రణాళికతో సర్వే చేయాలన్నారు. ప్రాంతీయ వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చాలని నివేదిక పంపామన్నారు. రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను కాపాడటానికి ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. 1,403 పాఠశాలల్లో 83 వేల 240 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నామన్నారు. మనబడి మన భవిష్యత్తు పథకం కింద 1571 పనులు




మంజూరు కాగా, 1,052 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 519 పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మరో రూ.4.43కోట్లతో 147 పనులు సమగ్ర శిక్ష అభియాన్ కింద జరుగుతున్నాయన్నారు. పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 35,380 ఎకరాలలో 32,092 మంది రైతులు సేంద్రీయ పద్ధతిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.70 లక్షల ఎకరాలలో పంటలు సాగుతున్నాయని, 78% ఈక్రాప్ బుకింగ్ పూర్తి అయ్యిందన్నారు. ఉద్యాన వన పంటల సాగులో బాపట్ల జిల్లా 90 శాతానికి పైగా లక్ష్యాలను చేరుకుని రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. పంటల విస్తీర్ణం మరింత పెరగడానికి రైతులలో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. 4,500 ఎకరాలలో బిందు, తుంపర సేద్యం లక్ష్యంగా యూనిట్ల స్థాపనకు రూ.40కోట్ల రాయితీ ఏపీఎంఐపి ద్వారా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3.36 లక్షల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గుండ్లకమ్మ జలాశయంలో 1.50 లక్షల చేప పిల్లలు వదలడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధిపై సమగ్ర వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ఎడమ కాలువ పరిధిలోని చెరువులన్నీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నింపుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఇలోగా తాగునీటి చెరువులన్నీ నింపాలని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది బిఎల్వోలు విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నథింగ్ లైక్ వోటింగ్, ఐ వోట్ ఫర్ బెటర్ ఇండియా అంటూ కొమరోలు ప్రధాన వీధులగుండా నినాదాలను ఇస్తూ, ప్రలోభాలకు తలగ్గొ కుండా బెటర్ ఇండియాను నిర్మించుకొనటంలో, ఓటు హక్కును పొంది, ఓటు హక్కును వినియోగించుకుంటామని ఓటర్ల ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వకృత్వపు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే



ఇద్దరు సీనియర్ సిటిజన్ లను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సర్వేయర్ సిలార్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్లు నాయక్, రంగారావు, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు అశ్వని కుమార్, వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

## నివాస స్థలాల మధ్యలో అతిథి గృహాలు వద్దు: సిపిఐ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మా మొదటి ప్రాధాన్యత కోరిక నివాస స్థలాలు మధ్య అతిథి గృహాలు వద్దు మీ అండ మాకు శ్రీ రామ రక్ష అంటూ సీపీఐ పార్టీ బాపట్ల జిల్లా సీనియర్ నాయకుడు జెల్ది భాగ్య శ్రీధర్ వద్ద వారి గోడు వెళ్లబోసుకున్నారు సూర్యలంక గ్రామస్తులు. బాపట్ల నియోజకవర్గం సూర్యలంక గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నారు వారి జీవనం చాపల వేట ప్రాణాలు ఫలంగా పెట్టి నడి సముద్రంలోకి సద్ది బువ్వ కట్టుకొని జిల్లాలు దాటి పెళ్లి సముద్రంలో వేట కొనసాగించి తిరిగి గమ్యం చేరుకొని వారి వలలో చిక్కిన చేపలను విక్రయించి వచ్చిన డబ్బులతో పిల్లలకు చదువు, తిండి,దుస్తులు సమకూర్చుకుంటామని శ్రీధర్ కు తెలిపారు.




# యువత చేతిలో దేశ భవిష్యత్తు

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎస్.వరకుమార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, కొత్తగా ఓటర్లుగా నమోదైన వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ యస్.వరకుమార్ తెలిపారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చీమకుర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. వరకుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు మన బాధ్యత కూడా అని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, తద్వారా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని తెలిపారు. మండల తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదైన వారికి ఓటరు కార్డులను స్పెషల్ డిప్యూటి కలెక్టర్, తహసీల్దార్, పురపాలక కమిషనర్ చేతుల మీదగా అందజేశారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మెప్మా సిబ్బంది, బిఎల్వోలు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎంపీడీవో ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయం నందు నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా మండల స్థాయి లో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. అదే విధంగా 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటీజన్స్ కు సన్మానం చేసారు. తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజలకు మరియు విద్యార్థులకు ఓటు యొక్క ఆవశ్యకత తెలుపుతూ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ నందు పలువురు విద్యార్థులు మరియు ఓటర్లు సెల్ఫీ దిగారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నరసింహా రావు, డిప్యూటీ తహసీల్దార్ మాధవరావు, ఎలెక్షన్ డిటి.అరుణ, సీనియర్ అసిస్టెంట్ సురేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల సుబ్బారావు, జనసేన నాయకులు తాతినేని రాము, ఎలెక్షన్ ఆపరేటర్ ఫణీంద్ర కుమార్, మెప్మా సిబ్బంది, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు మరియు అధ్యాపకులు, బిల్వోలు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణకు ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం ప్రదానం

### అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: 2024వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రకాశం జిల్లాలో సమర్ధవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు ఎలక్షన్ సెల్‌లో విధులు నిర్వహిస్తూ ఎన్నికల సంబంధించిన బందోబస్తు స్కీమ్‌ను ఏర్పాటు చేయటంలో ప్రకాశం జిల్లా ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ 'ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజ్మెంట్'అవార్డును జనవరి 25న శనివారం విజయవాడ నందు జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎస్ కె.విజయానంద్ చేతుల మీదగా రూ 15 వేలు నగదు, మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే విధంగా బందోబస్తుకు సంబంధించిన స్కీమ్ ను ఉన్న సిబ్బందితో ఎక్కడ ఇబ్బంది లేకుండా బాగా ఏర్పాటు చేయటం జరిగింది. 'ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్ సెక్యూరిటీ మేనేజ్మెంట్' అవార్డు అందుకున్న ఐటి కోర్ సిఐను జిల్లా ఎస్పీ అభినందించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంచార్జ్ తహసీల్దార్ కే కిషోర్ కుమార్, ఎంఈఓ-2 రమణయ్య, ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, ఇన్చార్జ్ తహసీల్దార్ కిషోర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,రెవెన్యూ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణములో ప్లే కార్డ్సును చేత పట్టుకుని, ఓటు హక్కు గురించి నినాదాలు చేశారు. అనంతరం ప్రజలతో కలసి మానవహారంగా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పలువురు ప్రముఖులు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన గుడిపాటి రామారావు కుమారుడు పవన్ కుమార్, తోట మోహనబాబు కుమార్తె గాయత్రిల నిశ్చితార్థ వేడుకలు శనివారం స్థానిక ఆర్యంయస్ కళ్యాణమండపం నందు జరిగాయి. ఈ సందర్భంగా పవన్ కుమార్, గాయత్రిలను పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు రాజకీయ పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: విద్యావంతులు ఓటు ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి తెలియచేయాలని ఈ.ఆర్.ఓ జాన్సన్ కోరారు. దర్శి అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో దర్శి మండల హెడ్ క్వాటర్ నందు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, సంఘ సేవకులు జి.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి పంచాయతీకి చెందిన బలసాని ఏసేబు(లేట్), రూతమ్మ తృతీయ కుమారుడు బలసాని శేఖర్ స్వాతిల వివాహం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ రాజు, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, బద్దెల లక్ష్మణరెడ్డి, బద్దెల గోపాల్ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, పోలిచర్ల ఇరిమయ్య, వేసుపోగు గురవయ్య, ఇటిక రమేష్, బలసాని యాకోబు, బలసాని రాజేష్, బలసాని కిషోర్, వెలుగొండయ్య, కేతబోయిన వెంకటస్వామి పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ర్యాలీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతలపాడులో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా తాహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అధ్యక్షతన ర్యాలీ, మానవహారం, నిర్వహించి, తదుపరి సీనియర్ సిటిజనులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు మన జన్మ హక్కు అని ప్రతిజ్ఞ చేయించారు. పలు పర్యాయములు ఓటు వేసిన సీనియర్ సిటిజనులను తహసిల్దార్ ఆదిలక్ష్మి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో డి.వెంకారెడ్డి, డిప్యూటీ తాహ సిల్దార్ ఎస్కే మాబు సుభాని, మండలటిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రామ్ తేజ, వీఆర్వోల సంఘం మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవ వేడుకలు

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని బాలికల గురుకుల పాఠశాల నందు గల 53, 56, 57 పోలింగ్ బూత్ల నందు ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్( దాదా) పాల్గొని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పోలింగ్ స్టేషన్ పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించి పార్టిసిపేషన్స్‌కు సర్టిఫికెట్లు, సీనియర్ సిటిజన్ మొగల్ గఫార్ బేగ్ సన్మానం, ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మహమ్మద్ మున్వర్, బిఎల్‌వోలు షేక్ ఖాదర్ వలీ, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

## క్విస్ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ కాలేజ్ అఫ్ ఫార్మసీలో జాతీయ ఓటర్ల దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ గాయత్రిల నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ పాల్గొని జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా నేడు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది 'నథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కిషోర్ బాబు పాల్గొని ప్రతి విద్యార్థి తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. యువజన సంక్షేమశాఖ, సీఈఓ శ్రీమన్నారాయణ ,స్టెప్ అసిస్టెంట్ మేనేజర్ రాజా, పావని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనమూర్తి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని పాఠశాలలో 1987 సంవత్సరంలో ఎస్.ఎస్.సి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో శనివారం ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకా రెడ్డి, హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రావుల సుబ్బారావు, ఇందుర్తి నాగేశ్వరరావు, బొడ్డు రామలింగయ్య, మట్టా మురళి, జి.స్వామి, కె.సమీర్ కుమార్, కే.సత్యనారాయణ, మేళం సుబ్బారావు, మద్ది శ్రీనివాసరావు, కారంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయాదవ్, మరికొందరిపై కేసు నమోదు

## విధులకు ఆటంకం కలిగించినందుకు వివిధ సెక్షన్లపై నమోదు: ఎస్సై

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని సల్లూరులో ఓ సమాజ వర్గానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతి చెందటంతో వేరే సామజిక వర్గానికి చెందిన వారు అంత్యక్రియలు అడ్డుకున్నారని బి సి వై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ కు తెలపటంతో సల్లూరు గ్రామానికి ఆయన చేరుకున్నారు. ఆ వర్గీయులకు మద్దతుగా ఎటువంటి పోలీసు అనుమతులు లేకుండా సమూహంగా ఏర్పడి ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారని, దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగినట్లు ఎస్సై వి.వేమన తెలిపారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగించినందుకు వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. పూర్వము నుండి రెండు వర్గాలవారికి వేరువేరుగా స్మశానవాటికలు ఉన్నప్పటికీ, ఎలిగల వెంకటేశ్వర్లు అను ఓ సామజిక వర్గానికి చెందిన వ్యక్తి చనిపోగా, వారు మరొక కులస్తులకు చెందిన స్మశాన వాటికలోనే మృతుడు శవమునకు అంత్యక్రియలు నిర్వహించాలని, గత 50 సంవత్సరాలుగా ఉన్న ఆచారాన్ని ఒకసారిగా మేమే అక్కడ దహనం చెయ్యాలనే అంతర్లీన కుట్రలో భాగం గా విజయవాడ లో ఎమ్మెల్సీ చేయబడిన వ్యక్తి మృత దేహాన్ని సళ్ళూరు గ్రామానికి తీసుకునివచ్చి అక్కడ వేరే వర్గం తో కావాలని గొడవపడే ఆలోచనతో నినాదాలు చేస్తూ, వారు పోలీసు వారి మాటలు వినకుండా, విధులకు ఆటంకం కలిగించి, మృతుని మృతదేహంను మరొక వర్గానికి చెందిన స్మశానవాటిక లోనే అంత్యక్రియలు నిర్వర్తించుకోమని కావాలని సమస్యని సృష్టించినప్పటికీ రెవెన్యూ మరియు పోలీసు డిపార్ట్మెంట్స్ అక్కడికి వెళ్లి ఎప్పటికప్పుడు సమస్యని పరిష్కరించాలని ప్రయ త్నం చేసి వారికి ప్రత్యామ్నాయం చూపించిన ప్పటికి వినకుండా, కొంతమంది అప్పటికప్పుడు వారికి స్మశాన వాటికలో కొంత భాగమును రాతపూర్వకంగా వ్రాసి ఇస్తేనే, మృతుని మృతదేహము కు అంత్యక్రియలు చేస్తామని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారితో వాగ్వివాదానికి దిగారాన్నారు. ఎంత



చెప్పినా వినకుండా మృతుని శవాన్ని గ్రామ ప్రజలు మరొక వర్గానికి సంబంధించిన స్మశాన వాటిక ముందు దారిలో రోడ్డుకు అడ్డంగా ఉంచి వెళ్లిపోయారు. దానికి రెవెన్యూ మరియు పోలీసు వారు స్పందించి అవతలి వర్గం తో మాట్లాడి దహనసంస్కరకలకు మృతదేహాన్ని వారి అభీష్టం మేరకు వారు కోరుకున్న దగ్గరే దహనం చేసినట్లు ఎస్ ఐ వేమన తెలిపారు , ఊరిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఈ విషయమై శుక్రవారం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడైన బోడె రామచంద్ర యాదవ్ సల్లూరు గ్రామంలోని కొంతమంది యాదవ వర్గీయులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట గల కర్నూలు - ఒంగోలు రాష్ట్ర రహదారిపై సమూహంగా ఏర్పడి, రోడ్ పై బైఠాయించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. సాధారణ ప్రజానీకం ను భయభ్రాంతులకు గురిచేయటం, పోలీసు వారిని ప్రాణాపాయ స్థితిలో ఉన్న 108 అంబులెన్స్ వాహనానికి కూడా దారి ఇవ్వకుండా అడ్డుకుని ఇబ్బందులు కలుగజేశారని అందుకు కారకుడైన రామచంద్ర యాదవ్, ఆ సామాజిక వర్గీయులు పొదిలి పట్టణం నందు 163 బిఎన్ఎస్ఎస్ కింద ఆర్డర్లు ఉన్నాకూడా ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఆందోళన చేసారు. ఆందోళన చేయకూడదని తెలిపి అడ్డుకున్న పోలీసు వారి విధులకు ఆటంకపరిచి మరియు పోలీసు వారిని గాయపరిచి నందున పొదిలి పోలీస్ స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. త్వరలోనే అసలైన నిందితులను అందరినీ అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఓటర్ల దినోత్సవ పోటీల్లో టీఆర్ఆర్ విద్యార్థుల విజయదుందుభి



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల్లో ఓటు హక్కు మీద అవగాహన కల్పించడం కోసం ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ మరియు క్విజ్ పోటీల్లో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు విద్యార్థినీ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. నెల్లూరు జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో డిబేట్‌లో కళాశాల సెకండ్ బి.ఎ విద్యార్థి కే.శివకుమార్, తృతీయ బహుమతి, క్విజ్ పోటీలో ఎం.ప్రేమ్‌సాయి థర్డ్ బి.ఏ తృతీయ బహుమతి గెలుచుకోవడం జరిగింది. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదగా ఈరోజు ఈ బహుమతులు అందజేయడం జరిగింది. కందుకూరు నియోజకవర్గం స్థాయిలో క్విజ్ పోటీలో ఎం.ప్రేమ్‌సాయి, కే.శివ కుమార్, ఆర్.మహేష్, ఎస్కే.సైదాబీలు బహుమతులు గెలుచుకున్నారు. డిబేట్ పోటీలో కే.శివకుమార్, కే.అశ్విని, ఎన్. వెంకట్రావు బహుమతి గెలుచుకున్నారు. వ్యాసరచనలో లక్ష్మి స్రవంతి, ఆర్ మహేష్, ఎస్కే సైదాబీ మరియు ఎం ప్రేమ్ సాయిలు బహుమతులు గెలుచుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ మరియు దేశభక్తియుత రీల్స్ తయారు చేసే పోటీలను నిర్వహించడం జరిగింది. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అనేక రకాల కార్యక్రమాల్లో పాల్గొంటూ వారి సత్తాని చాటుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# జిల్లా కమ్మవారి సేవా సంఘం దాతృత్వం

## హర్షిణీలో ఇద్దరు విద్యార్థులకు రూ.40 వేలు ఫీజు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హర్శిని కాలేజీలో చదువుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఇద్దరు విద్యార్థులకు రూ 40 వేల రూపాయలు ఫీజును అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి అలా హనుమంతు రావు, గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతి రావు, పావులూరి బాపయ్య చౌదరి, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కర్ రావు, వడ్డెంపూడి సుజాత, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, దుగ్గినేనీ వెంకటరావు, గోగినేని శ్రీను, తదితరులు ఉన్నారు.

# భాష్యం స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్పోర్ట్స్ మీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు.1924లో తొలిసారిగా జనవరి 25న వింటర్ ఒలింపిక్స్ నిర్వహించారు ఆ సందర్భాన్ని పురస్కరించుకొని భాష్యం చీమకుర్తి బ్రాంచ్ లో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు ఎం.వి. రమణారావు (సూర్య), ఏ. రామబ్రహ్మం ను ఆహ్వానించడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ బాబు నాయక్, ప్రకాశం భాష్యం స్కూల్స్ జోనల్ ఇన్చార్జి కృష్ణ గణేష్ ఆహ్వానించడం జరిగింది. ప్రముఖ భారతీయ సీనియర్ జర్నలిస్ట్ రాజేంద్ర అవస్థి జన్మదినం కూడా ఈ రోజే కావడం వలన ఆయన చిత్రపటానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా పాఠశాలలో పలు క్రీడలను నిర్వహించి అందులో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు ముఖ్య అతిథులు, గౌరవాధ్యక్షులు ఆత్మీయ అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి భాష్యం స్పోర్ట్స్ జెండాను ముఖ్యఅతిథిలో చేతుల మీదుగా ఆవిష్కరించారు. అతిథుల చేతుల మీదుగా బెలూన్స్ను గాలిలోకి ఎగర వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తర్వాత క్రీడాజ్యోతిని అతిథులు వెలిగించి విద్యార్థుల ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రమణారావు రామబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటపాటల్లో కూడా పాల్గొంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోరావా లని పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ జయకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటుగా విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరమని అందుకే భాష్యం విద్యాసంస్థల్లో పలు రకాల కార్యక్రమాలతో పాటు క్రీడా కార్యక్రమాలు కూడా ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఉంటామని దీనికి ప్రకాశం జోన్ జోనల్ ఇన్చార్జి కృష్ణ గణేష్, చక్కటి సహకారాన్ని అందిస్తారని అదేవిధంగా చైర్మన్ కృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ సహకారాన్ని అందిస్తారని ఎప్పటికప్పుడు మమ్మల్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఉంటారని తెలియజేశారు.

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ వాళ్లు స్టేట్ లెవెల్ సెలక్షన్స్ నిర్వహించి భాష్యం విద్యార్థులను కూడా సెలెక్ట్ చేసుకోవడం జరిగింది సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులను మేనేజ్మెంట్ వారు అభినందించారు.

# పెట్రోలుబంకు కొలతలకు వచ్చిన వారిని అడ్డుకున్న దివి శివరాం



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు తహసీల్దార్ కార్యాలయంలో పెట్రోల్ బంకు నిర్మాణం కోసం కొలతలకు వచ్చిన వారిని ప్రజలతో కలిసి మాజీ ఎమ్మెల్యే దివి శివరాం అడ్డుకున్నారు. కందుకూరు పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో పెట్రోల్ బంకు ఏర్పాటును స్థానికులు కొంత కాలంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం కొలతలు తీసుకుంటున్న వ్యక్తులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం అడ్డుకొని ప్రశ్నించారు. ఎవరి అనుమతితో కొలతలు తీసుకుంటున్నారు పెట్రోల్ బంకు ఏర్పాటు కొలతలకు అనుమతులు ఉంటే అనుమతులు చూపించాలని ప్రజల అధిష్టానానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటారా ఇది మంచి పద్ధతి కాదు ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దీంతో అక్కడి పోలీసులు చేరుకొని విషయంతెలుసుకున్నారు. శివరాం వెంట టిడిపి నాయకులు తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు గ్రౌండ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది చేత 'ఓటర్స్ డే' ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత్‌లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందని ఈరోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్, పాండు రంగారావు, ఆర్ఐ లు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాగళ్ల ప్రకాష్‌కు నీలం ఘననివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ సంస్మరణ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పాల్గొని ఘన నివాళులర్పించారు. గుంటూరు జిల్లా డోకిపర్రు గ్రామంలో శనివారం మధ్యాహ్నం మరణించిన దళిత నాయకుడు పగల ప్రకాష్ కుమారుడు పాగళ్ల రాజ్ కుమార్‌కు తన చదువు కొనసాగింపు కోసం రూ 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు, న్యాయవాది దుర్గ, మునయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు ఉన్నారు.






ఒంగోలు నగరంలోని మిని స్టేడియంలో గుంటూరు ఆక్స్‌ఫోర్డ్ స్కూల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్

# యువత తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి







## రైజ్‌లో అవగాహన సదస్సులో జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బి ది చేంజ్ ఫౌండేషన్, రైజ్ కాలేజీ ఆధ్వర్యంలో జరిగిన 'కాస్ట్ యువర్ ఓటు-బట్ నాట్ కాస్ట్ యువర్ ఓటు' కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాల కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఓటు ప్రముఖ్యత గురించి వివరించారు. యువత తమ ఓటును రిజిస్ట్రేషన్ చేసుకొని ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకులోను అవకుండా, జాతి, కుల, మత వివక్షత లేకుండా ఓటు హక్కును వినిగించుకున్నపుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమని సూచించారు. అందే విధంగా 2024 ఎన్నికలలో జిల్లాలో అత్యధిక వోటింగ్ నమోదు అయిన సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్, ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎంపిక అయ్యారన్న విషయాన్ని గుర్తుచేశారు. చివరిగా అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండలం ఎంఎస్‌ఓ వీరాంజనేయులు, రైస్ కాలేజీ డైరెక్టర్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, బీ ది చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు వెంకటసాయితో సహా పలువురు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గ్రంధాలయ సిబ్బంది, పాఠకులతో ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశం దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలాగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠకులు దేవసహాయం, దాసరి సుందరం మాట్లాడుతూ ఇప్పటికీ ఓటరు గుర్తింపు లేని వ్యక్తులకు ఈ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాలు చేయటం వలన ఓటు హక్కు పట్ల గురించి అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. తదుపరి ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది జి.శాంసన్, యం. శివకుమారి, యస్. అనిల్ బాబు, ఎట్కు. మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు దరఖాస్తులు చేసుకొండి : యంపిడిఓ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 8వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకోవాలని దోర్నాల యంపిడిఓ నాసర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దోర్నాల మండలానికి బీసీలకు 23 యూనిట్లు, ఈబీసీలకు 11 యూనిట్లు మంజూరయ్యాయని, వాటి వివరాలు సచివాలయాల నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శవాన్ని అంత్యక్రియలు చేయకుండా సహకరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### ద్రావిడ దేశం కృష్ణారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా పొదిలి మండలం సల్లూరు గ్రామ నివాసి యాదవ సామాజిక వర్గానికి చెందిన యలగల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మృతదేహాన్ని ఆదిపత్య వర్గాలు వారు ఉపయోగించే స్మశాన వాటికలో అంత్యక్రియలు చేయకుండా అడ్డుకొని అదే ఊర్లో ఉన్న వేరే చిన్న స్మశానంలో దహనం చేసుకోవాలని ఉదయం 11 గంటల నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు దహనం చేయకుండా అడ్డుకున్న ఆదిపత్య వర్గాల వారికి కొమ్ము కాయటమే కాకుండా బాధిత మహిళలను దుర్భాషలాడి నిర్లక్ష్యంగా ప్రవర్తించిన పొదిలి సీఐ కె .వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ వేమన ఇరువులపై చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బాధిత మహిళలు, బీసీవై పార్టీ కార్యకర్తలతో కలిసి ద్రావిడ దేశం అధ్యక్షుడు వి. కృష్ణారావు ఒక పిటిషన్ అందచేశారు. అదేవిధంగా పోలీసులతో పాటు నిర్లక్ష్యం వహించిన సంబంధిత రెవెన్యూ అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా వేరొక పిటిషన్ కృష్ణారావు అందజేశాడు. ఈ కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ కార్యకర్తలు కె. సత్యనారాయణ యాదవ్, నర్రావుల శ్రీనివాస్, ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు, మృతుని తల్లి ఎలగాల అంజమ్మ, భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజనితిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి ముఖ్యఅతిథిగా హాజరై, ఓటర్ల బాధ్యతలను స్పష్టంగా వివరించారు. రాజనితిశాస్త్ర విభాగం అధ్యాపకుడు శ్రీ చెనామనేని వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించగా, అందరూ రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరిస్తూ, ఏ ప్రభావానికీ లోనవకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ డోలా అనంత లక్ష్మి, శ్రీమతి పి.యామినీ అమ్మాజి, మన్నె శ్రీనివాసులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంతో ప్రజాస్వామ్యానికి మనుగడ

### – 76 ఏళ్ల రాజ్యాంగ స్ఫూర్తి ఇంటింటికీ చేరాలి

### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంతో నియంతలు, అరాచక శక్తులు, ఎదురోడ్డి ప్రజాస్వామ్యం మనగలుగుతుందని, భారత రాజ్యాంగంలో ఆమోదం పొంది, అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇకనైనా ఆ స్ఫూర్తి ఇంటింటికీ చేరాల్సిన సమయం ఆసన్నమైందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవ సందర్భంలో అది పౌరులందరి చేతిపుస్తకంగా మార్చినప్పుడే అనుకున్న లక్ష్యసాధనకు బాటలు పడతాయని అన్నారు. అదే స్ఫూర్తితో రాజ్యాంగానికి అనుగుణంగా, ప్రజాస్వామ్యం, పౌరహక్కుల పరిరక్షణ కేంద్రంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతోందన్నరు. దర్శి నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.అంబేద్కర్ రాసిన ఆ రాజ్యాంగం ఉండబట్టే నియంతలు, అరాచకశక్తులకు ఎదురొడ్డి ప్రజాస్వామ్యం మనగలుగుతోందన్నారు. గడిచిన అయిదేళ్లు రాష్ట్రంలో పరిస్థితులు కూడా అందుకు నిదర్శనంగా తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించి, అందరూ సమానంగా జీవించాలని కోరుకుంటూ ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుందామని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.

## పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 'డీప్ లెర్నింగ్'పై గెస్ట్ లెక్చర్

టంగుటూరు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పరిధిలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 జనవరి 25వ తేదీన "డీప్ లెర్నింగ్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తృతీయ సంవత్సరం ఏఐడిఎస్, ఏఐఎంఎల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లో డేటా అనాలిస్ట్, ఎంఎల్ ఇంజినీర్, డేటా ఇంజినీర్‌గా పని చేస్తున్న సందీప్ చింతకింది పాల్గొన్నారు. ఆయన డీప్ లెర్నింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సాంకేతికత అనేక రంగాల్లో ఎలా విస్తృతంగా ఉపయోగపడుతోందో, ముఖ్యంగా పరిశోధన, ఆరోగ్యం, వాణిజ్యం, ఆటోమోటివ్ వంటి విభాగాలలో దాని ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మార్కెట్‌లో వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి, ఏఐడిఎస్ విభాగాధిపతి డాక్టర్ కే. సుధీర్ చక్రవర్తి, ఏఐఎంఎల్ విభాగాధిపతి హీనా కౌసర్, కార్యక్రమ సమన్వయ కర్తలు బి.శ్రావణి, పి.గౌరిశంకర్, ఇతర అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని శనివారం పట్టణంలో మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జివిఆర్ హైస్కూల్ నుండి కందుకూర్ రోడ్డు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, కందుకూర్ రోడ్డు సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. దేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను, ప్రాముఖ్యతను తాసిల్దార్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కత్తి శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ వేల్పుల సింగయ్య, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాంసాహార విక్రయాలు నిషేధం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా 26 వ తేదీ ఆదివారం పట్టణంలో మాంసాహారం నిషేధించడం జరిగిందని, జంతువదశాల మూసి వేయబడునని, కావున మాంసం వ్యాపారస్తులు, చికెన్ స్టాల్స్ చేపల వ్యాపారులు 26వ తేదీ ఆదివారం అంగళ్లు మూసివేయాలని, హొటల్స్ రెస్టారెంట్లు కూడా 26వ తేదీ మాంసం విక్రయాలు జరుపకూడదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.